## ప్రజలకు శ్రీరామ నవమి శుభాకాంక్షలు

### మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్‌రావు

**సిద్దిపేట రూరల్, మార్చి 26, ప్రభాతవార్త :** శ్రీరామ నవమి పర్వదినాన్ని పురస్కరించుకొని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్‌రావు గురువారంప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీరామనవమి పర్వదినాన్ని ప్రజలు భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని అకాంక్షించారు. శ్రీరాముడు కష్టాల్లో మనో నిబ్బరం కోల్పోకుండా ముందుకు సాగి విజయం సాధించారని చెప్పారు. మానవ అవతారమూర్తులైన సీతారాములు ధర్మ సంస్థాపనకు నిలువుటద్దంగా నిలిచారని తెలిపారు. శ్రీరాముని అనుగ్రహంతో అన్నిరంగాల్లో పురోభివృద్ధిని సాధించాలని..ఈ యేడు వర్షాలు సమృద్ధిగా కురిసి రైతులు ఆనందంతో పాడి పంటలతో వర్ధిల్లాలని భగవంతున్ని ప్రార్థిస్తున్నట్లు వివరించారు. శ్రీరామ నవమి సందర్భంగా శ్రీసీతారామచంద్రస్వామి కళ్యాణోత్సవాన్ని వేడుకగా జరుపుకోవాలని... ప్రజలందరూ ఆనందోత్సాహాల మధ్య సుఖ:సంతోషాలతో ఉండాలని కోరారు. కెసిఆర్ నాయకత్వంలో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టుతో మండు టెండల్లో మత్తళ్లు దూకుతున్నాయన్నారు.




మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట

వార్త


### నియోజకవర్గంలోని చెరువుల, కుంటల మరమ్మతులకు

## రూ.1 కోటి 8 లక్షల నిధులు మంజూరు : హరీష్‌రావు

**సిద్దిపేట,ప్రభాతవార్త ప్రతినిధి:**

సిద్దిపేట నియోజకవర్గంలోని చెరువులు,కుంటల మరమ్మత్తులకు రూ.1 కోటి 7 లక్షల 85 వేల నిధులు మంజూరు వచ్చినట్లు మాజీ మంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు తెలిపారు.గురువారం ఆయన మాట్లాడుతూ సిద్దిపేట రూరల్ మండలం ఇంద్రగూడెం,పల్లెకుంట,మొంటి కుంటల పునరుద్దరణకు రూ.48 లక్షల 28 వేల నిధులు మంజూరు వచ్చినట్లు తెలిపారు. మిట్టపల్లి గుండ్ల చెరువు ఫీడర్ ఛానల్ వద్ద నూతన బ్రిడ్జి నిర్మాణానికి రూ.47 లక్షల 20 వేలు మంజూరు వచ్చినట్లు తెలిపారు. నంగునూర్ మండలం ముండ్రాయి గ్రామం మెరుపు కుంట ఇటీవల వర్షాలకు కుంట దెబ్బ తినడంతో శాశ్వతంగా మరమ్మత్తు చేయాలని రైతులు తన దృష్టికి తెచ్చారని తెలిపారు. మెరుపుకుంట శాశ్వత మరమ్మతునతకు రూ.12 లక్షల 45 వేలు మంజూరు చేసినట్లు తెలిపారు. పనులు త్వరగా ప్రారంభించి పూర్తి చేయడానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.



కార్మికశాఖ, జిల్లా ఇన్‌చార్జి మంత్రిని కలిసిన బిఎన్ఆర్‌కెఎస్ ప్రతినిధులు

## దరిపల్లి చంద్రంకు శ్రమశక్తి అవార్డు అందజేయాలి

### కార్మికశాఖ, జిల్లా ఇన్‌చార్జి మంత్రికి విన్నపం

**సిద్దిపేట రూరల్, మార్చి 26, ప్రభాతవార్త :** రాష్ట్రంలో భవన నిర్మాణ కార్మికుల హక్కుల కోసం అలుపెరుగని పోరాటం చేస్తున్న బిఎన్ ఆర్‌కెఎస్ రాష్ట్ర అధ్యక్షుడు, కాంగ్రెస్ పార్టీ టిపిసిసి సభ్యులు శ్రమ శక్తి అవార్డుకు అర్హుడని బిఎన్ఆర్‌కెఎస్ ప్రతినిధులు రాష్ట్ర కార్మికశాఖ జిల్లా ఇన్‌చార్జి మంత్రి గడ్డం వివేక్‌వెంకటస్వామిని కలిసి హైదరాబాద్‌లో కలిసి గురువారం విన్నవించారు.సిద్దిపేట జిల్లా కేంద్రానికి చెందిన దరిపల్లి చంద్రం తాపీ మేస్త్రిగా పని చేస్తూ అంచలంచలుగా ఎదిగి 2004 భవన నిర్మాణ కార్మిక సంఘాన్ని ఏర్పాటు చేసి అనాటి నుంచి నేటి వరకు కార్మికుల హక్కుల సాధన కోసం కృషి చేస్తున్నారని తెలిపారు. 2021లో భవన నిర్మాణ రంగాల కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నికైయి. కార్మికుల కోసం పోరాటాలు, ఉద్యమాలు చేస్తూ వస్తున్నా దరిపల్లి చంద్రంకు శ్రమ శక్తి అవార్డు అందజేయాలని కోరారు. కార్యక్రమంలో బిఎన్ఆర్‌కెఎస్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

### హుస్నాబాద్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా సాయిని మల్లేశం

#### సెక్రటరీగా ఒగ్గోజు సదానందం



నూతన అధ్యక్ష కార్యదర్శులను సత్కరిస్తున్న దృశ్యం

**హుస్నాబాద్ రూరల్, మార్చి 26, ప్రభాతవార్త :** హుస్నాబాద్ బార్ అసోసియేషన్‌కు సంబంధించిన 2026-2027 సంవత్సరానికి ఎన్నికలు గురువారం శాంతియుత వాతావరణంలో జరిగాయి.ఈ ఎన్నికల్లో అధ్యక్ష పదవితో పాటు పలు కార్యవర్గ పదవులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యాయి. అధ్యక్షుడిగా సాయిని మల్లేశం, వైస్ ప్రెసిడెంట్ ఎన్నికయ్యారు. జనరల్ సెక్రటరీ పదవుల కోసం ఓటింగ్ నిర్వహించగా మొత్తం 52 ఓట్లలో జన రల్ సెక్రటరీ పదవికి 32 ఓట్లు సాధించి ఒగ్గోజు సదానందం విజయం సాధించారు. వైస్ ప్రెసిడెంట్ పదవికి 30 ఓట్లు సాధించి బాకం సంపత్ కుమార్ ఎన్నికయ్యారు. జాయింట్ సెక్రటరీలుగా కొంకట శ్రీనివాస్, కాసాటి సంధ్యా రాణి (మహిళా రిజర్వేషన్) ఎన్నికయ్యారు. ట్రెజరర్‌గా బోయిని సదన్ మహరాజ్, లైబ్రరీ సెక్రటరీగా డి.ప్రవీణ్‌కుమార్, స్పోర్ట్స్ కల్చరల్ సెక్రటరీగా జె.కిరణ్ ఎన్నికయ్యారు. లేడీ రిప్రజెంటేటివ్‌గా శ్రీదేవి ఎన్నికయ్యారు. సీనియర్ ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులుగా కన్నోజు రామకృష్ణ, దొంతరబోయిన వెంకటయ్య ఎన్నిక కాగా ఒక మహిళా రిజర్వ్ పోస్టు ఖాళీగా ఉంది. జూనియర్ ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులుగా వుప్పరపెల్లి సంపత్, విజయగిరి అజయ్ ఎన్నికయ్యారు. ఇక్కడా ఒక మహిళా రిజర్వ్ పోస్టు ఖాళీగా ఉంది. ఈ ఎన్నికలు శాంతియుతంగా నిర్వహించబడినట్లు ఎన్నికల అధికారి జి.రఘువీర్ తెలి పారు. కొత్తగా ఎన్నికైన కార్యవర్గానికి సభ్యులు అభినందనలు తెలియ జేస్తూ, బార్ అసోసియేషన్ అభివృద్ధికి కృషి చేయాలని ఆకాంక్షి ంచారు.

### గజ్వేల్ అధ్యక్షుడిగా కిరణ్‌సాగర్‌రావు...



మాట్లాడుతున్న బార్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడు కిరణ్‌సాగర్‌రావు

**గజ్వేల్ టౌన్, మార్చి 26(ప్రభాతవార్త):** పట్టణంలోని కోర్టు ప్రాంగణం లో బార్ అసోసియేషన్ ఎన్నికలు గురువారం శాంతియుతంగా నిర్వహిం చారు. ఈ ఎన్నికల్లో బార్ అసోసియేషన్ అధ్యక్ష పదవికి కిరణ్‌సాగర్ రావు, బత్తుల రాజు పోటీచేయగా న్యాయవాదులు ఓటు హక్కును విని యోగించుకున్నారు. గజ్వేల్ బార్ అసోసియేషన్‌లో 78 మంది న్యాయ వాదులు సభ్యులుగా ఉండగా, ఎన్నికల ఫలితాల్లో కిరణ్‌సాగర్‌రావుకు 52 ఓట్లు రాగా, బత్తుల రాజుకు 18 ఓట్లు వచ్చాయి. ఈ ఫలితాల్లో కిరణ్‌సాగర్‌రావు భారీ మెజార్టీతో విజయం సాధించారు. ఫలితాలు వెల్ల డైన వెంటనే ఆయనకు మద్దతుగా ఉన్న న్యాయవాదులు ఆనందం వ్యక్తం చేస్తూ శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం నూతనంగా ఎన్నికైన బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కిరణ్‌సాగర్‌రావు మాట్లాడుతూ బార్ అసోసియేషన్‌లో సభ్యత్వంకలిగిన ప్రతి న్యాయ వాది సమస్యలను పరిష్కరించేందుకు తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అదేవిధంగా కోర్టులో న్యాయవాదులకు అవసరమైన మౌలిక వసతుల అభివృద్ధి, న్యాయవాదుల సంక్షేమం, వారి వృత్తిపరమైన సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారిస్తానని తెలిపారు. బార్ అసోసియేషన్‌ను మరింత బలోపేతం చేసి, న్యాయవాదుల ఐక్యతతో ముందుకు తీసుకెళ్లడం తన ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.

### తేనెటీగల పెంపకంపై రైతులకు శిక్షణ శిబిరం

**మర్కుక్, మార్చి 26 (ప్రభాతవార్త):** మండల కేంద్రంలోని రైతువేదిక లో రైన్‌ఫెడ్ ఏరియా డెవలప్‌మెంట్ పథకం కింద రైతులకు గురువారం తేనెటీగల పెంపకం, ఆగ్రో ఫారెస్ట్రీ పంటల సాగుపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఉద్యానవన అధికారి సువర్ణ, శాస్త్రవేత్త శైలజ, హార్టికల్చర్ అధికారి సౌమ్యలు హాజరై రైతులకు శిక్షణ ఇవ్వడం జరిగింది. గ్రామాల్లో రైతులు తేనెటీగల పెంపకం, ఆగ్రో ఫారెస్ట్రీ పంటల సాగుపై మొగ్గు చూపాలని, అలాంటి పంటలకు ప్రభుత్వం సహకరిస్తుందని సూచించారు. ఆధునిక సాగు పద్ధతులతో దిగుబడులు పెంచుకోవచ్చని పేర్కొన్నారు. అనంతరం హాజరైన రైతులకు ప్లాస్టిక్ బుట్టలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి రాము, ఉద్యాన విస్తరణాధికారులు అరవింద, విజయ్, వ్యవసాయ విస్తరణాధికారులు విష్ణువర్ధన్, యాదవరెడ్డి, మల్లారెడ్డి, బాబు, శ్రీకాంత్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# 68% రుణాల పంపిణీ పూర్తి

## నెలాఖరులోగా మిగిలిన రుణాలు : సిద్దిపేట జిల్లా కలెక్టర్





సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ హైమావతి

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:**

2025-26 ఆర్థిక సంవత్సరంలో 10,736 కోట్ల రూపాయల రుణాల లక్ష్యంగా నిర్ణయించగా 2025 డిసెంబర్ నాటికి 68శాతంతో రూ.7309 రుణాలను అందించడం జరిగిందని సిద్దిపేట జిల్లా కలెక్టర్ కె.హైమావతి అన్నారు. కలెక్టరేట్‌లో గురు వారం బ్యాంకర్లతో నిర్వహించిన ప్రత్యేక సమా వేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. ఈ నెలాఖరు లోగా 2025-26 లక్ష్యంలో మిగతా రుణాలను అందించాలని ఆదేశించారు. 2026-27 ఆర్థిక సంవత్సరానికి ఆయా బ్యాంకుల రుణ నిల్వలు, మార్కెట్ షేర్ ఆధారంగా బ్యాంకులవారీగా ఏప్రిల్ మాసంలో ప్రయారిటీ, నాన్‌ప్రయారిటీ రుణ లక్ష్యా లను నిర్దేశించడం జరుగుతుందని వాటిని సాధిం చేందుకు సిద్దంగా ఉండాలన్నారు. ఎస్సీ కార్పొ రేషన్ రుణ ప్రణాళిక 2025-26 సంవత్సరానికి రుణాల మంజూరుకు ఏప్రిల్ 2 చివరి తేదీలో దర ఖాస్తు చేసుకునేందుకు ప్రకటన ఇవ్వడం జరిగింద న్నారు. సబ్సిడీతో అందించే ఆయా రుణాలను నిర్దిష్ట సమయంలో లబ్దిదారులకు అందించాలన్నారు. ఎస్టీ, బీసీ, మైనార్టీ సంక్షేమ శాఖల రుణాలు, పరిశ్రమలశాఖ రుణాలు, మహిళల ఆర్థిక అభివృద్ధి కోసం జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ, మెప్మా ద్వారా మహిళా సంఘాలకు అందించే రుణాలను వ్యవసాయ రుణాలను నిర్దేశిత లక్ష్యం మేరకు అందించాలన్నారు. సమావేశంలో స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్, ఎల్డీఎం హరిబాబు, ఎస్సీ కార్పోరేషన్ ఈడీ విజయ్ భార్గవ్, డిఆర్‌డిఎ పిడి జయదేవ్ ఆర్య, జిల్లా వ్యవసాయ అధికారి స్వరూపరాణి, బ్యాంకర్లు పాల్గొన్నారు.

### విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు...

**రాయపోల్, మార్చి 26 (ప్రభాతవార్త):**

విధుల్లో నిర్లక్ష్యం వహించే వారిపై కఠిన చర్యలు తప్పవని సిద్దిపేట జిల్లా కలెక్టర్ కె.హైమావతి హెచ్చరించారు. గురువారం రాయపోల్‌లోని తహ సీల్దార్ కార్యాలయాన్ని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి అధికారుల పనితీరును పరిశీలించారు. ముందుగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు అందుతున్న వైద్య సేవలను క్షేత్రస్థాయిలో పరిశీలించి అటెండెన్స్ రిజిస్టర్‌ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మెడికల్ ఆఫీసర్ ఫీల్డ్ విజిట్‌లో ఉన్నారని సిబ్బంది చెప్పడంతో కలెక్టర్ వీడియో కాల్ ద్వారా నిజానిజాలు తెలుసు కున్నారు. వైద్యులు, సిబ్బంది ఆసుపత్రి సమయా లను ఖచ్చితంగా పాటిస్తూ ఎల్లప్పుడూ రోగులకు అందుబాటులో ఉండి మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు.అనంతరం తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించి అటెండెన్స్ రిజిస్టర్‌ను పరిశీలించారు.

తహసీల్దార్ నుంచి కిందిస్థాయి సిబ్బంది వరకు అందరూ విధి వేళలను కచ్చితంగా పాటించాలని ఆదేశించారు. రిజిస్ట్రేషన్ వివరాలను కూడా ఆరా తీశారు. ఎలక్టోరల్ మ్యాపింగ్ ప్రక్రియ పై ప్రత్యేక దృష్టి సారించాలని, బూత్ స్థాయి అధికారుల పనితీరును పర్యవేక్షించాలని తహసీ ల్దార్‌కు సూచించారు. అదేవిధంగా రీజినల్ రింగ్ రోడ్డు భూసేకరణ ప్రక్రియలో మండలంలోని గ్రామాల భూ యజమానులతో చర్చలు జరిపి ఆర్బిట్రేషన్‌ను వంద శాతం పూర్తిచేయాలని స్పష్టం చేశారు. ప్రభుత్వ సేవలు ప్రజలకు సమయానికి, సమర్థవంతంగా అందేలా ప్రతి ఉద్యోగి బాధ్యతగా పనిచేయాలని కలెక్టర్ సూచించారు.

# బంకుల్లో పెట్రోల్ నిల్..?

**-ఇబ్బందుల్లో సామాన్య జనం**

**-బంకుల వద్ద పడిగాపులు**



పెట్రోల్ బంక్‌లో పెట్రోల్ కోసం డబ్బాలతో పట్టుకుని వేచ చూస్తున్న వాహనదారులు

**సదాశివపేట, మార్చి 26, ప్రభాతవార్త:**

గల్ఫ్ దేశాలలో జరుగుతున్న యుద్ధ ప్రభావం వలన పెట్రోల్ కొరత ఏర్పడుతుందన్న భయాం దోళనలో ప్రజలు పెట్రోల్‌ను స్టాకు ఉంచుకోవడానికి బాటిల్స్, క్యాన్లతో పంపులవైపు పరిగెడుతున్నారు. వంటగ్యాస్, పెట్రోల్ తగినంత స్టాకు ఉందని ప్రభుత్వం ఎంత నమ్మకంగా చెప్పినప్పటికీ ప్రజల్లో నమ్మకం మాత్రం కలగటంలేదు. సదాశివపేటలోనే కాక పరిసర ప్రాంతాలలోని సుమారు 10 బంకుల్లో సైతం పెట్రోల్‌కోసం ప్రజలు ఎగబడడంతో మంగళ వారంరాత్రి వరకు అన్ని బంకుల్లో పెట్రోల్ ఖాళీ అయింది. బుధవారం ఉదయం నుండి సా యంత్రం వరకు పది కిలోమీటర్ల పరిధిలో ఎక్కడా పెట్రోల్ దొరకకపోవడంతో ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు. సదాశివ పేటలో బస్టాండ్ ప్రాంతంలోని ఒక పెట్రోల్ పంపులో బుధవారం సాయంత్రం స్టాకు రావడంతో ప్రజలు ఒక్కసారిగా డబ్బాలు, క్యాన్లతో పంపువద్ద క్యూ కట్టారు. గతంలో ఒకసారి డబ్బాలలో పెట్రోల్ తీసుకొని పోవడం వలన కొన్ని అనర్థాలు జరగడంతో అప్పటి పోలీస్ కమిషనర్ ఇకపై డబ్బాలలో పెట్రోల్ పోయకూడదని ఆదేశాలు జారీ చేయటం జరిగింది.

ప్రస్తుతం పెట్రోల్‌కు కొరత ఏర్పడు తుందన్న భయంతో మళ్లీ డబ్బాలలో, క్యాన్ లలో పెట్రోల్ తీసుకుని వెళ్తున్నారు. ఈ ప్రభావం ఎన్నిరోజులు ఉంటుందో వేచి చూడక తప్పదు.

### అక్రమంగా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు : తహసీల్దార్

**పెద్దశంకరంపేట, మార్చి 26, ప్రభాతవార్త :**

అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు తీసు కుంటామని పెద్ద శంకరంపేట తాసిల్దార్ ప్రభుదాస్, ఎస్సై ప్రవీణ్‌రెడ్డి అన్నారు. గురువారం సాయంత్రం ఎంపీడీవో కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. ఎవరైనా అక్రమంగా ఇసుకను తరలిస్తే వాహనాలను సీజ్ చేయడం జరుగుతుందని, కేసులు కూడా నమోదు చేయడం జరుగుతుందన్నారు. ఇందిరమ్మ గృహాలకు సంబంధించి ఇసుక అవసరం అయినవారు మన ఊరు మన ఇసుక అనే యాప్ ద్వారా ఇసుకను బుక్ చేసుకుంటే తాసిల్దార్ అనుమతులు మంజూరు చేస్తారని వివరించారు.. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ రమేష్ పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు..

# రైతులకు 18 గంటల విద్యుత్ సరఫరా చేయాలి

## బిఆర్ఎస్ పార్టీ గజ్వేల్ నియోజకవర్గ ఇన్‌చార్జి వంటేరు ప్రతాప్‌రెడ్డి



మేదినిపూర్ సబ్ స్టేషన్ ముందు దర్నా నిర్వహిస్తున్న బిఆర్ఎస్ నాయకులు

**కొండపాక, మార్చి 26, ప్రభాతవార్త**

వ్యవసాయానికి 18 గంటల నాణ్యమైన విద్యు త్‌ను సరఫరా చేయాలని బిఆర్ఎస్ పార్టీ గజ్వేల్ నియోజకవర్గం ఇన్‌చార్జి వంటేరు ప్రతాప్‌రెడ్డి డిమాండ్ చేశారు. గురువారం దేవి రవీందర్ అధ్య ర్యంలో కుకునూరుపల్లి మండల పరిధిలోని మేదిని పూర్ విద్యుత్ సబ్ స్టేషన్ ముందు రైతులతో కలిసి ఆయన ధర్నా నిర్వహించి విద్యుత్ శాఖ ఎఈకి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు రైతులను అన్నివిధాలుగా ఆదుకుంటా మని కల్లబొల్లి కథలు చెప్పి అధికారంలోకి వచ్చాక హామీలను అమలు చేయకుండా అన్యాయం చేస్తుం దన్నారు. పంటలు కోతకు వచ్చే సమయంలో కరంటు సరిగా ఇవ్వకపోవడంతో పంటలు ఎండి పోయే పరిస్థితులు నెలకొన్నాయని ఆయన ఆవే దన వ్యక్తం చేశారు. సిఎం రేవంత్‌రెడ్డి ఇచ్చిన హామీలను ఏ ఒక్కటీ నెరవేర్చకుండా రైతులను దగా చేస్తున్నడని విమర్శించారు. ఎరువుల సరఫరా, రైతు భరోసా, రైతు బీమా ఇవ్వడంలో కాంగ్రెస్ ప్రభుత్వం సిఎం రేవంత్‌రెడ్డి విఫలమయ్యాడన్నారు. సిఎం రేవంత్‌రెడ్డి మాటలేమో కోటలు దాటుతు న్నాయి కాని పనులు మాత్రం గడప దాటడం లేదని విమర్శించారు. కెసిఆర్ ప్రభుత్వ హయాం లో 18 గంటల నాణ్యమై విద్యుత్ సరఫరా, రైతు బందు, రైతు బీమాతోపాటు వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేయడానికి ప్రాజెక్టులు నిర్మించి కాలు వల ద్వారా నీటిని చెరువులకు, కుంటలకు పంపిణీ చేశారని గుర్తు చేశారు. రైతులను రాజులను చేసిన ఘనత కెసిఆర్‌కు దక్కుతుందన్నారు.కాని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిక రైతులను నిండా ముంచుతుందని పేర్కొన్నారు.ఇప్పటికైనా ఇచ్చిన హామీలను వెరవేర్చి రైతులను అదుకొవాలని ఆయన డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో రైతు బంధు సమితి రాష్ట్ర మాజీ కౌన్సిల్ సభ్యుడు దేవి రవీందర్, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు అకుల భద్రప్ప. సర్పంచులు మదుసూదన్, సుదర్శన్, రమేష్‌గౌడ్, సంపత్ యాదవ్, కర్ణాకర్, శ్రీలత మహిపాల్, శిల్పనర్సింలు, కనకవ్వ ఐలయ్య, మాజీ సర్పంచ్ కిరణ్ కుమార్‌చారి, నాయకులు కొల సద్గుణ రవీందర్, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



సిసి కెమెరాలను ప్రారంభిస్తున్న అడిషనల్ డీసీపీ కుశాల్కర్

## సిసి కెమెరాల ఏర్పాటుతో ప్రజలకు రక్షణ

### అడిషనల్ డిసిపి అడ్మిన్ కుశాల్కర్

**చిన్నకోడూరు, మార్చి 26, ప్రభాతవార్త :** సిసి కెమెరాల ఏర్పాటుతో ప్రజ లకు ఎంతో రక్షణ ఉంటుందని అడిషనల్ డీసీపీ అడ్మిన్ కుశాల్కర్ అన్నారు. మండల పరిధిలోని చంద్లాపూర్ సర్పంచ్ సురగోని శేఖర్‌గౌడ్ ఆధ్వర్యంలో సిద్దిపేట సురక్ష నేత్ర రెండో విడత కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన 10 సీసీ కెమెరాలను గురువారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. ప్రతి గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడానికి ముందుకు రావాల న్నారు. గ్రామ ప్రజలకు వెన్నుదన్నుగా సీసీ కెమెరాలు నిలుస్తాయన్నారు. కార్యక్రమంలో రూరల్ సీఐ శ్రీను, చిన్నకోడూరు ఎస్ఐ చంద్రమోహన్, ఉప సర్పంచ్, గ్రామ యువకులు, ప్రజలు పాల్గొన్నారు.

## నేర నియంత్రణకు సిసి కెమెరాలు కీలకం

### - ఎసిపి నర్సింహులు



మాట్లాడుతున్న గజ్వేల్ ఏసిపి నర్సింహులు

**గజ్వేల్ టౌన్, మార్చి 26 (ప్రభాతవార్త):** గ్రామాల్లో నేరాల నియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణకు సిసి కెమెరాలు ఎంతో ఉపయోగపడతాయని గజ్వేల్ ఏసిపి నర్సింహులు అన్నారు. గురువారం గజ్వేల్ మండలం పిడిచెడ్ గ్రామంలో ఏర్పాటుచేసిన 12 సిసి కెమెరాలను గ్రామ సర్పంచ్ అశోక్‌రెడ్డి, గజ్వేల్ సిఐ రవికుమార్‌లతో కలిసి ఏసిపి నర్సింహులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏసిపి నర్సింహులు మాట్లాడుతూ గ్రామాల్లో సిసి కెమెరాలు ఏర్పాటు చేయడం ద్వారా నేరాలు తగ్గే అవకాశముందని తెలిపారు. అనుమానాస్పద వ్యక్తుల కదలికలను గుర్తించడానికి, ఘటనలపై స్పష్టమైన ఆధారాలు లభించడానికి సిసి కెమెరాలు ఎంతగానో దోహదపడతాయని అన్నారు. ప్రతి గ్రామంలో ప్రజల సహకారంతో సిసి కెమెరాల ఏర్పాటు దిశగా ముందుకు రావాలని సూచించారు. శాంతిభద్రతల పరిరక్షణ పోలీసుల బాధ్యత మాత్రమే కాదని, గ్రామస్తులంతా భాగస్వాములై సహకరించాల న్నారు. పిడిచెడ్ గ్రామం ఇతర గ్రామాలకు ఆదర్శంగా నిలుస్తుందని అభిప్రాయపడ్డారు. గ్రామ సర్పంచ్ అశోక్‌రెడ్డి మాట్లాడుతూ గ్రామ భద్రతను మరింత బలోపేతం చేయాలనే ఉద్దేశంతో సిసి కెమెరాలు ఏర్పాటు చేశామని తెలిపారు. గ్రామాభివృద్ధితోపాటు భద్రతపైనా ప్రత్యేక దృష్టి పెట్టామని చెప్పారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## పెద్దశంకరంపేట పిహెచ్‌సి అప్‌గ్రేడ్‌కు చర్యలు

### జిల్లా వైద్యాధికారి శ్రీరామ్

**పెద్దశంకరంపేట, మార్చి 26, ప్రభాతవార్త :** పెద్దశంకరంపేట ప్రభుత్వా సుపత్రిని కమ్యూనిటీ హెల్త్ సెంటర్(సిహెచ్‌సి)గా అప్‌గ్రేడ్ చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా వైద్యాధికారి శ్రీరామ్ తెలిపారు. గురువారం స్థానిక పిహెచ్‌సిలో ప్రజాపాలన ప్రగతిప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన సమగ్ర వైద్యశిబిరాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గైనకాలజిస్ట్, పీడియాట్రిషన్, ఆప్తమా లజిస్ట్, డెంటిస్ట్, ఆర్థోపెడిక్ రంగాలకు చెందిన వైద్యులు సేవలను అందిస్తు న్నారని, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ సంజీవరెడ్డి సూచనమేరకు పీహెచ్సీని సీహెచ్సీగా మార్చేం దుకు ప్రణాళిక రూపొందిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ జంగం రేణుక,వైద్యులు షరీఫొద్దీన్, నవ్య, సునీల్, కవిత, వసంత, హెచ్ఓ యాదయ్య, సూపర్వైజర్ రమణాబాయి, సిబ్బంది పాల్గొన్నారు.

## ఉరేసుకుని వ్యక్తి ఆత్మహత్య

**నర్సాపూర్ రూరల్, మార్చి 26,ప్రభాతవార్త:** మండల పరిధిలోని రామ చంద్రాపురం గ్రామానికి చెందిన స్వామి(42), అనారోగ్యం కారణంగా గురు వారం ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. నర్సాపూర్ ఎస్ఐ రంజిత్‌రెడ్డి కథనం ప్రకారం... స్వామికి ఫిట్స్ సమస్య ఉందని, దీనికి కారణంగా అతడు ఎంతగానో బాధపడేవాడని కుటుంబసభ్యులు తెలిపారు. బుధవారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఫ్యాన్‌కు ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతుడి భార్య నిర్మల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రంజిత్‌రెడ్డి తెలిపారు.

### చిన్నశంకరంపేటలో ట్రాన్స్‌ఫార్మర్ ధ్వంసం

**చిన్నశంకరంపేట, మార్చి 26,ప్రభాతవార్త:** ట్రాన్స్‌ఫార్మర్‌ను గుర్తు తెలి యని దుండగులు ధ్వంసం చేసి ఆయిల్, రాగి తీగను ఎత్తుకెళ్లిన సంఘటన మండల పరిధి గవ్వలపల్లి చౌరస్తాలో గురువారం చోటు చేసుకుంది. ఉదయం పంట పొలాలకు నీళ్లు పెట్టడానికి వెళ్లిన రైతులు బోరు మోటార్లు నడవక పోవడంతో ట్రాన్స్‌ఫార్మర్ వద్దకు వెళ్లి గమనించగా గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేసి అందులోని ఆయిల్, రాగి తిగను ఎత్తుకెళ్లినట్లు గుర్తించారు. విద్యుత్ శాఖ సిబ్బందికి సమాచారం అందించగా వారు పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.



ట్రాన్స్‌ఫార్మర్‌ను ధ్వంసం చేసిన దుండగులు

## రాములోరి కళ్యాణానికి విఠలేశ్వరాలయం ముస్తాబు



శ్రీసీతారామ కళ్యాణోత్స వానికి ముస్తాబైన విఠలేశ్వరాలయం

**వెల్దుర్తి, మార్చి 26, ప్రభాతవార్త:**
మండల కేంద్రమైన వెల్దుర్తి లోని శ్రీ విఠలేశ్వర ఆలయంలో శ్రీ సీతారామ చంద్ర స్వామి వారి కళ్యాణోత్స వ కోసం ఆలయాన్ని ముస్తాబు చేశారు. రంగులతో దీపాలతో అలంకరించి రాముడి పెళ్లికి అందరూ రారండి అంటూ ఆహ్వాన పత్రికలతో వేడుకుంటున్నారు. కాగా ఆలయంలో జరిగే అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయడం జరిగిందని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం. శోభయాత్ర. బోనాల ఊరికింపు. రథం తిరుగుట మొదలైన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు.

## కనులపండువగా వేంకటేశ్వర కళ్యాణం



వేంకటేశ్వర కళ్యాణ దృశ్యం

**పాపన్నపేట, మార్చి 26, ప్రభాతవార్త:**
మండల కేంద్రమైన పాపన్నపేటలో గురువారం భూదేవి లక్ష్మి ౣ సహిత శ్రీ వేంకటేశ్వర కళ్యాణం కనుల పండుగగా జరిగింది.పాతూర్ లోని వెంకటేశ్వర ఆలయంలో జరిగిన కళ్యాణ వేడుకలకు గ్రామంలోని మహిళలు పెద్ద ఎత్తున హాజరయ్యారు.స్థానిక అర్చకులు విశ్వనాధశర్మ ఇంటివద్ద నుండి వేంకటేశ్వర స్వామి ఎదుర్కోలు వేడుకలు నిర్వహించారు. కళ్యాణ ఉత్సవంలో స్థానిక సర్పంచ్ పావని, నరేందర్‌గౌడ్, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు రాజే శ్వర్కోవురి రామక్రిష్ణ దంపతులు: పూజలో పాల్గొన్నారు. వేద పండితులు విశ్వనాథ్ శర్మ, నవీన్ శర్మ కళ్యాణం నిర్వహించారు.

## రోడ్డు అభివృద్ధికి ముందడుగు

### –40 ఫీట్లు స్థలం ఇచ్చిన వ్యక్తులకు ఘనసత్కారం



తోట శ్రీధర్, యెనిశెట్టి రాజును సన్మానిస్తున్న మున్సిపల్ పాలకవర్గం

**రామాయంపేట, మార్చి 26, ప్రభాతవార్త:**
పట్టణ అభివృద్ధి కోసం స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఆదర్శంగా నిలిచిన తోట శ్రీధర్, యెనిశెట్టి రాజులను మున్సిపల్ పాలకవర్గం ఘనంగా సత్కరించింది. రామాయంపేటలో చేపడుతున్న రోడ్డువిస్తరణ కార్యక్రమంలో భాగంగా, తమ ఇంటిస్థలంలో నుంచి సుమారు 40ఫీట్లు వరకు ఇవ్వడానికి వారు ముందుకురావడం స్థానికంగా ప్రశంసలు అందుకుంటోంది. ప్రజా ప్రయోజనాన్ని ముందుంచుకుని తీసుకున్న ఈనిర్ణయం ఇతరులకు మార్గ దర్శకంగా నిలుస్తుందని నాయకులు పేర్కొన్నారు. ఈసందర్భంగా పాలక వర్గ ప్రతినిధులు వారికి పూలమాలలువేసి, శాలువాతోసత్కరించి అభినందిం చారు. ప్రజా ప్రయోజనం కోసం వ్యక్తిగత త్యాగంచేసిన వారిరువురిపై పట్ట ణం మొత్తంమీద ప్రశంసల వర్షం కురుస్తోంది. ఈకార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు గజవాడ నాగరాజు, కొక్కు ప్రవీణ్, గుగులోత్ రవి, నాయ కులు పోచమ్మల గణేష్, యెనిశెట్టి అశోక్, దాకి స్వామి, చిలుక విరాట్, మహ్మద్ ఖదీర్, సాబేర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టిజన్ కార్మికుల సమస్యలను పరిష్కరించాల్సిందే!

### –ఎస్పీడిసిఎల్ కంపెనీ ఛైర్మెన్ వెంకట్‌నాయక్




ట్రాన్స్‌కో డిఇ కార్యాలయం ముందు ధర్నా చేస్తున్న ఆర్టిజన్ కార్మికులు

**జోగిపేట, మార్చి 26, ప్రభాతవార్త:**
విద్యుత్ సంస్థల్లో పనిచేస్తున్న ఆర్టిజన్ కార్మికులకు ఏపిఎస్ఇబి రూల్స్ వర్తింపచేయాలని, అలాగే సమాన పనికి సమాన వేతనం అందచేయాలని ఎస్పీడిసిఎల్ కంపెనీ ఛైర్మెన్ వెంకట్ నాయక్, జెఏసి జిల్లా కన్వీనర్ దుర్గ్యనాయక్‌లు డిమాండ్ చేశారు. తెలంగాణ విద్యుత్ ఆర్టిజన్ కార్మికుల జాయింట్ యాక్షన్ కమిటి పిలుపుమేరకు గురువారంనాడు జోగిపేట ట్రాన్స్‌కో డిఇ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్టిజన్ కార్మికులను విద్యార్హతలు బట్టి కన్వర్షన్ చేయాలని, మీటర్ రీడింగ్ వర్కర్లను, పోల్‌టు పోల్ వర్కర్లను, ఎఫ్‌ఓసి వర్కర్లను కూడా విద్యుత్ సంస్థలు విలీనం చేసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు కార్మికులకు తమ మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్మికులు రంజిత్, జోగినాథ్, రాజెందర్, సాయిలు, పవన్, నాగరాజు, మల్లేశం, సుధాకర్, హరిక్రిష్ణ, సురేష్, వాసీమ్, ముక్తార్‌పాష తదితరులు పాల్గొన్నారు.

## వ్యాపార నిర్ణయంలో ఎఐ ఎంఎల్ వినియోగంపై కార్యశాల

### –గీతంలో మే 25 నుంచి 29 వరకు, ప్రతిరోజూ సాయంత్రం 6.00 నుంచి రాత్రి 9.00 గంటల వరకు

**పటాన్‌చెరు, మార్చి 26, ప్రభాతవార్త:**
గీతం స్కూల్ ఆఫ్ బిజినెస్ లో వ్యాపార నిర్ణయం తీసుకోవడం కోసం కృత్రిమ మేధస్సు యంత్ర అభ్యాసంపై మే నెల 25 నుంచి 29వ తేదీ వరకు, ప్రతిరోజూ సాయంత్రం 6.00 నుంచి రాత్రి 9.00 గంటల వరకు ఐదు రోజుల ఆన్ లైన్ ఆచారణాత్మక కార్యశాల (యాజమాన్య వికాస కార్యక్రమంఎండీపీ)ను నిర్వహిస్తున్నట్టు గురువారం వెల్లడించారు. ఆధునిక వ్యాపార నిర్ణయం తీసుకోవడంలో కృత్రిమ మేధస్సు (ఎఐ), మెషీన్ లెర్నింగ్ (ఎంఎల్) యొక్క పెరుగుతున్న ప్రాధాన్యాన్ని సదస్యులకు పరిచయం చేయడం ఈ కార్యక్రమ లక్ష్మని తెలిపారు. బిజినెస్ అనలిటిక్స్, డేటాసైన్స్, ఏఐఎంఎల్ అప్లికేషన్లలో విస్తృత అనుభవం ఉన్న విద్యావేత్త, పరిశోధకుడు డాక్టర్ ఎం.కామాక్షయ్య ప్రధాన శిక్షకుడిగా వ్యవహరిస్తారని పేర్కొన్నారు. ఇందులో పాల్గొనాలనే ఆసక్తి ఉన్నవారు, తమ పేర్లను నమోదు చేసుకోవాలని, రుసుము చెల్లించాలని, వివరాలకు డాక్టర్ జోసెఫ్ పాల్‌ను సంప్రతించాలని సూచించారు.

## గుట్టుచప్పుడు కాకుండా వార్షిక బడ్జెట్

### –అధికారుల వ్యవహారశైలిపై సర్వత్రా విమర్శలు




సదాశివపేట మున్సిపల్ కార్యాలయం

**సదాశివపేట, మార్చి 26, ప్రభాతవార్త:**
ఈ మధ్యకాలంలో రాష్ట్రంలోని పలు కీలకశాఖల అధికారులు కాని నాయ కులు కాని పాత్రికేయులను దూరం పెడుతున్నారు. ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉంటూ అనేక రకాలైన సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువెళ్లే పాత్రికేయులను దూరంగా ఉంచడంలో అంతర్యం ఏమిటని పలు అనుమా నాలకు దారితీస్తున్నాయి. జర్నలిస్టులను గుర్తించి ప్రభుత్వం వారికి జిల్లా కలెక్టర్ ద్వారా అక్రిడేషన్ కార్డు మంజూరు చేసినప్పటికీ వారిని అధికారులు ముఖ్యమైన ప్రజాపాలనకు సంబంధించిన కార్యక్రమాలకు అనుమతించక పోవడంలో అంతర్యం ఏమిటి? సంగారెడ్డి జిల్లా సదాశివపేట మున్సిపాలిలో ఫిబ్రవరి నెల 28వ తేదీన జరిగిన పురపాలక సర్వసభ్య సమావేశానికి పాత్రికేయులను అనుమతించకపోవడంపై ప్రజలలో పలు అనుమానాలు రేకె త్తిస్తున్నాయి. ప్రస్తుతం ఉన్న పాలకవర్గంలో సగానికిపైగా కొత్తవారు ఎక్కువమంది మహిళలు ఉన్నారు. వారికి అధికారులుచేసే జిమ్మిక్కు లెక్కలపై అవగాహన లేకపోవడంతో నోరుమెదపకుండా చూస్తూ కూర్చుం టారు. అడిగే పాత్రికేయులను సమావేశానికి అనుమతించరు. ముఖ్య నాయ కులు అధికారులు కలిసి ఏదో పెద్ద కుంభకోణానికి తెరతీస్తున్నారేమోనని మేధావులు అనుమానం వ్యక్తంచేస్తున్నారు. సదాశివపేట పట్టణంలో జరుగు తున్న పరిణామాలపై జిల్లా కలెక్టర్ స్పందించి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## ప్రభుత్వ భూములు కబ్జాకాకుండా చర్యలు చేపట్టాలి



ఛైర్మెన్ క్రిష్టారెడ్డికి వినతిపత్రం అందచేస్తున్న దృశ్యం

**జోగిపేట, మార్చి 26, ప్రభాతవార్త:**
జోగిపేట మున్సిపాలిటీ పరిధిలో ప్రభుత్వ భూములు కబ్జాకాకుండా చర్యలు చేపట్టాలని అందోలు–జోగిపేట మున్సిపాలిటీ 12వ వార్డు కౌన్సిలర్ కొబోయిన సరస్వతి డిమాండ్ చేశారు. గురువారంనాడు జరిగిన మున్సిపల్ జనరల్ బాడీ సమావేశంలో ఆమె మాట్లాడుతూ మున్సిపాలిటి పరిధిలో ప్రభుత్వ భూములను గుర్తించాలని, వాటిని కబ్జాచేయకుండా చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని ఆమె కోరారు. అలాగే తమ వార్డులో తాగునీటటి సమస్య తలెత్తకుండా చర్యలు చేపట్టాలని కోరారు. క్లాక్‌టవర్ నుంచి రాజరాజేశ్వరస్వామి మందిరం వరకు సిసిరోడ్డు నిర్మాణం చేపట్టాలని కౌన్సిలర్ కొబోయిన సరస్వతి కోరారు.

## మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి

### –సిఐ జాన్‌రెడ్డి



సదస్సులో మాట్లాడుతున్న సిఐ జాన్‌రెడ్డి, ఎస్ఐ రంజిత్‌కుమార్‌రెడ్డి

**నర్సాపూర్, మార్చి 26, ప్రభాతవార్త:**
విద్యార్థులు మత్తు పదార్థాలకు బానిసలు కావదదని అలాగే మాదక ద్రవ్యాలకు విద్యార్థులు దూరంగా ఉండాలని నర్సాపూర్ సిఐ జాన్ రెడ్డి అన్నారు. బుధవారం నర్సాపూర్ మండల పరిధిలోని నాగులపల్లి గ్రామం లోని ప్రాథమిక ఉన్నత పాఠశాలలో ఎస్సై రంజిత్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో రోడ్డు భద్రతల, మాదక ద్రవ్యాల పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సీఐ జాన్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు విద్యార్థులు చిన్న వయసులో వాహనాలు నడపవద్దని సూచిం చారు. విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండి మంచిగా చదివి ఉన్నత వ్యక్తులుగా తయారు కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కొర్పోల్ సుమతి శివకుమార్, ఉపాధ్యాయులు ప్రసన్నకుమార్ తదితరులు ఉన్నారు.

## మాదకద్రవ్యాల వ్యతిరేకతపై అవగాహన




డ్రగ్స్ పై అవగాహన కల్పిస్తున్న ఉపాధ్యాయులు

**వెల్దుర్తి, మార్చి 26, ప్రభాతవార్త:**
వెల్దుర్తిలోని పిఎంశ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం నాడు 9వ తరగతి చదువుతున్న వ్యతిరేకం గురించి హిందీ ఉపాధ్యాయురాలు రేణుకా దేవి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మాదకద్రవ్యాల వినియోగాన్ని అరికట్టడం. వాటి దుష్ప్రభావంపై అవగాహన కల్పించడం. రక్షించడం. ఇది వ్యక్తిగతంగా రక్షించడం కోసం తీసుకోవాల్సిన చేతుల గురించి ఆమె వివరించారు. డ్రగ్స్ అనేవి శరీరం మీద ప్రభావం చూపే పదార్థాలని అన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మెదడు పని తీరు, జ్ఞాపకశక్తి తగ్గిపోవటం, డిప్రెషన్, ఆందోళన, గుండెకు సంబంధించిన విషయాలపై తెలియజేశారు. అందుకు ఉపాధ్యాయులు జయసుధ, శైలజ, నవనీత తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ కార్మికుల ధర్నా

**కీసర, మార్చి 26, ప్రభాతవార్త:**
తమ న్యాయమైన డిమాండ్లను తక్షణం పరిష్కరించాలని విద్యుత్ శాఖ కాంట్రాక్ట్ కార్మికులు డిమాండ్ చేశారు. నాగారం డివిజన్ పరిధిలోని డివిజనల్ ఇంజనీర్ కార్యాలయం వద్ద గురువారం తెలంగాణ విద్యుత్ ఆర్టిజన్ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో ధర్నాకు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కీసర డివిజన్ జెఎసి చైర్మన్ జహంగీర్, కన్వీనర్ శాగంటి సత్యం, కోచైర్మన్ ఆంజనేయులు, కో కన్వీనర్ రామస్వామి తదితరులు పాల్గొన్నారు. ఎన్నో ఏళ్లనుంచి ఆర్టిసన్లు అధికా రులు చేయలేని పనులు కూడా రాత్రి, పగలు తేడా లేకుండా కష్టపడుతున్నారని తెలిపారు. విద్యార్హతలను బట్టి వారికి గుర్తింపు ఇవ్వాలని, ఉద్యోగ భద్రత కలిగించాలని డిమాండ్ చేశారు. ఏపిఎస్ఈబి నిబంధనలు అమలు చేయాలన్నారు. 30 రోజుల పని దినాల ప్రకారం.. కనీస వేతనాలు కల్పించాలని తదితర అంశాలపై వారు డిమాండ్ చేశారు.

## సీతారాముల కల్యాణం నిర్వహణకు సన్నాహాలు



ఎమ్మెల్యేకు ఆహ్వాన పత్రం అందిస్తున్న దృశ్యం

**గుమ్మడిదల, మార్చి 26, ప్రభాతవార్త:**
మండల కేంద్రమైన గుమ్మడిదల మున్సిపాలిటీలో శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకుని శ్రీకల్యాణ రామచంద్రస్వామి ఆలయంలో నిర్వహించనున్న సీతారాముల కల్యాణ మహోత్సవానికి సర్వం సిద్ధమైంది. ఈ సందర్భంగా జరిగే వేడుకలకు భారీగా భక్తులు తరలివచ్చే అవకాశముందని ఆలయ వర్గాలు తెలిపాయి. ఈ నేపథ్యంలో పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి, మెదక్ ఎంపీ రఘునందన్‌రావును మున్సిపల్ ఛైర్మన్ చిన్న పావని కుమార్‌గౌడ్ మర్యాదపూర్వకంగా కలిసి కల్యాణోత్సవ ఆహ్వాన పత్రికలను అందజేశారు. లోకక్షేమం కోసం నిర్వహించే ఈ పవిత్ర క్రతువుకు హాజరై స్వామివారి ఆశీస్సులు పొందాలని కోరారు. ప్రజాప్రతినిధులు ఆహ్వా నాన్ని స్వీకరించి వేడుకలు ఘనంగా నిర్వహించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పడమటి లక్ష్మారెడ్డి, వెంకట్రాంరెడ్డి, దేవాలయ కమిటీ సభ్యు లు, గ్రామ పెద్దలు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

## ఎంపి, ఎమ్మెల్యేకు గుమ్మడిదలలో ఆతిథ్యం



పుష్పగుచ్ఛం ఇచ్చి ఆహ్వానిస్తున్న దృశ్యం

**గుమ్మడిదల, మార్చి 26, ప్రభాతవార్త:**
గుమ్మడిదల మండల కేంద్రం గురువారం రాజకీయ ఆత్మీయతకు వేదికైంది. అభివృద్ధి పనుల శంకుస్థాపన కార్యక్రమాల కోసం విచ్చేసిన మెదక్ ఎంపీ ఎం. రఘునందన్ రావు, పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డిలకు స్థానిక నాయకత్వం ఘన స్వాగతం పలికింది. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకుడు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి తన నివాసాన్ని ఆతిథ్య గృహంగా మార్చి, మున్సిపల్ వైస్ ఛైర్‌పర్సన్ చిమ్ముల సంధ్యారెడ్డితో కలిసి ప్రత్యేకంగా తేనేటి విందు ఏర్పాటు చేశారు. ఆతిథ్యంలోని ఆప్యాయత, సాంప్రదాయ సౌరభం అతిథు లను ఆకట్టుకుంది. విందు అనంతరం ఎంపీ, ఎమ్మెల్యేలను శాలువాలతో సత్క రించి గౌరవించారు. ఇక మండల అభివృద్ధి దిశగా కొనసాగుతున్న పనులు, భవిష్యత్ కార్యాచరణపై కీలక చర్చలు జరిపారు. ఈ కార్యక్రమం కేవలం ఆతిథ్యానికి పరిమితం కాకుండా, స్థానిక రాజకీయ సమన్వయానికి కూడా వేదికగా నిలిచింది. వివిధ పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు హాజరై కార్యక్రమాన్ని మరింత ప్రాధాన్యంతో తీర్చిదిద్దారు.

## నేడు సీతారాంపూర్‌లో సీతారాముల కళ్యాణం

### –నేటి నుండి మూడు రోజులపాటు బ్రహ్మోత్సవాలు



శ్రీసీతారామచంద్రస్వామి (శ్రీరామగిరి క్షేత్రం) ఆలయం దృశ్యం

**నర్సాపూర్, మార్చి 26, ప్రభాతవార్త:**
నర్సాపూర్ మండలంలోని సీతారాంపూర్ గ్రామం (శ్రీరామగిరి క్షేత్రం)లో వెలసిన శ్రీసీతారామచంద్రస్వామి దేవస్థానంలో శ్రీరామనవమి సందర్భంగా బ్రహ్మోత్సవాలు నేటినుంచి వైభవంగా ప్రారంభం కానున్నాయి. శ్రీసీతారామ సేవా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మూడురోజుల పాటు ఈ బ్రహ్మోత్సవాల వేడుకలను నిర్వహిస్తున్నట్లు ఆలయ ధర్మకర్తలు గౌడచర్ల హరికృష్ణ శర్మ, హరి ప్రసాద్‌శర్మ, హరిచరణ్‌శర్మలు తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీరామనవమి బ్రహ్మోత్సవాలలో భాగంగా మొదటిరోజు శుక్రవారం శ్రీ సీతారామచంద్రస్వామిల కళ్యాణోత్సవం, రెండవరోజు శనివారం సామూహిక సత్యనారాయణ వ్రతాలు, ఆదివారం చండీసప్తశతీ మహాయాగం, పూర్ణాహుతి కార్యక్రమాలు ఉంటాయని పేర్కొన్నారు. ఈ బ్రహ్మోత్సవాల వేడుకలకు మాధవానందసరస్వతీ స్వామి, పూజ్య పాదవెంకటస్వామి మహారాజ్‌లు హాజరై భక్తులకు భక్తి ఆధ్యాత్మికత, అనుగ్రహ భాషణం చేయనున్నారని తెలిపారు. అంతేగాక ఈ ఆలయంలో అన్న ప్రసాద వితరణ కార్యక్రమం ఉంటుందని తెలిపారు. ఈమేరకు సీతారాంపూర్‌లో జరిగే శ్రీసీతారామచంద్ర స్వామిల కళ్యాణ మహోత్సవానికి భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామివారి కృపకు పాత్రులు కావాలని ఆలయ ధర్మకర్తలు కోరారు.

## భద్రత నియమాలు పాటించి ప్రమాదాలను నివారించాలి

### –పాపన్నపేట ఎస్ఐ శ్రీనివాస్‌గౌడ్




రోడ్డు భద్రత అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ శ్రీనివాస్‌గౌడ్

**పాపన్నపేట, మార్చి 26, ప్రభాతవార్త:**
రోడ్డు భద్రతానియమాలు పాటించి ప్రమాదాలకు దూరంగా ఉండాలని పాపన్నపేట ఎస్ఐ శ్రీనివాస్‌గౌడ్ పిలుపునిచ్చారు. పోలీస్ శాఖ ఆధ్వర్యంలో "అ్రరేవ్ అ లీవ్" కార్యక్రమంలో భాగంగా మండల ప్రజాపరిషత్ కార్యాలయం లో ఉపసర్పంచ్, వార్డు సభ్యులకు శిక్షణ కార్యక్రమంలో భాగంగా" అరైవ్ అలైవ్" అవగాహన కల్పించారు. ఇందులో భాగంగా గ్రామ పంచాయతీ ఉప సర్పంచ్లు, వార్డుసభ్యులు గ్రామపంచాయతీలలో ప్రజలకు ప్రమాదాల నివా రణకు తమవంతుగా ప్రజలకు రోడ్డు భద్రత, నియమాలు, నిబంధనల పై అవగాహన కల్పించాలని సూచించారు. ప్రభుత్వం రోడ్డుప్రమాదాల నివారణకు ఎంతో ప్రాధాన్యత నిచ్చి అరైవ్ అలైవ్ కార్యక్రమంతో ప్రత్యేక కార్యక్రమాల ద్వారా అవగాహన కల్పించాలన్న తలంపుతో చేపట్టిన వారోత్సవాల్లో బాగంగా మెదక్ ఎస్పీ శ్రీనివాస్‌రావు ఆదేశాల మేరకు గురువారం ప్రజా ప్రతినిధులను సైతం అవగాహన సదస్సులో భాగస్వాములుగా చేయాలన్న తలంపుతో గ్రామపంచాయతీ ఉపసర్పంచ్, వార్డుసభ్యులకు అవగాహన కల్పించారు. వాహనదారులు హెల్మెట్ ధరించడం వల్ల ప్రాణాలకు రక్షణకవచంలా ఉంటుం దని అందువల్ల ప్రతి ఒక్క వాహనదారుడు హెల్మెట్ తోపాటు సీటు బెల్టు ధరించాలన్నారు. బాధ్యతగావ్యవహరించినప్పుడే ప్రమాదాలనుగణనీయంగా తగ్గించవచ్చునని ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని వారికి సూచించారు. వాహనదారులు వాహనాలు నడిపేటప్పుడు రాంగ్ రూట్లో నడపకూడదని తెలియజేశారు.

## అభివృద్ధిలో పరిశ్రమల భాగస్వామ్యం పెరగాలి

### –పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి



ఆటోలు పంపిణీ చేస్తున్న దృశ్యం

**బొల్లారం, మార్చి 26, ప్రభాతవార్త:**
పరిశ్రమలు తమ సామాజిక బాధ్యత (సిఎస్ఆర్) నిధుల ద్వారా గ్రామాలు, పట్టణాల అభివృద్ధికి మరింత సహకరించాల్సిన అవసరం ఎంతైనా ఉందని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. గురువారం అమీన్‌పూర్ సర్కిల్ బొల్లారం డివిజన్ పరిధిలో ఐటిసి పరిశ్రమ సౌజన్యంతో 32లక్షల రూపాయలతో కొనుగోలుచేసిన కంప్యూ టర్లు, చెత్త సేకరణ ఆటోలు, త్రిచక్రసైకిళ్లపంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే జిఎంఆర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా బొల్లారం పరిధిలోని జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల, తెలంగాణ మోడల్ స్కూల్ పాఠశాలలకు 15 కంప్యూటర్లు, రెండు ప్రింటర్లు, బొల్లారం మున్సిపల్ విభాగానికి 8 చెత్త సేకరణ ఆటోలు, దివ్యాంగుల కోసం 3 త్రిచక్ర సైకిళ్లనులను ఎమ్మెల్యే జిఎంఆర్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. కార్యక్రమంలో అమీన్‌పూర్ డిప్యూటీ కమిషనర్ ప్రదీప్‌కుమార్, సిఐ రవీందర్‌రెడ్డి, మాజీ జడ్పిటిసి బాల్‌రెడ్డి, బిఆర్టియు రాష్ట్ర అధ్యక్షులు రాంబాబు, సీనియర్ నాయకులు హనుమంత్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, ఐటిసి సంస్థ జనరల్ మేనేజర్ శ్రీనివాస్, ప్లాంట్ హెడ్ సుబ్రహ్మణ్యం, మాజీ ప్రజాప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## నాగులపల్లిలో ఉచిత వైద్యశిబిరం



కార్యక్రమంలో మాట్లాడుతున్న సర్పంచి కొర్పోల్ సుమతిశివకుమార్

**నర్సాపూర్, మార్చి 26, ప్రభాతవార్త:**
నర్సాపూర్ మండల పరిధిలోని నాగులపల్లి గ్రామంలోసర్పంచ్ కొర్పోల్ సుమతి శివకుమార్ ఆధ్వర్యంలో సంగారెడ్డి ఎంఎన్ఆర్ హాస్పటల్ సహకారంతో ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. ఈసందర్భంగా గ్రామం లోని ప్రజలకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు. ఎంఎన్ఆర్ ఆస్పత్రి యాజమాన్యానికి సర్పంచ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో గ్రామస్తులు ఇంద్రసేనారెడ్డి, కాంగ్రెస్‌పార్టీ యువజన అధ్యక్షుడు రమేష్‌లు ఉన్నారు.

## తాగునీటి సంక్షోభం నివారణకు అధిక ప్రాధాన్యం

### –జనరల్ బాడీ సమావేశంలో ఛైర్మెన్ ఎస్.క్రిష్టారెడ్డి



సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న ఛైర్మెన్ ఎస్.క్రిష్టారెడ్డి

**జోగిపేట, మార్చి 26, ప్రభాతవార్త:**
ప్రస్తుత వేసవి కాలంలో తాగునీటి సంక్షోభాన్ని అధిగమించేందుకు అధిక ప్రాధాన్యతినిస్తూ మున్సిపాలిటీ పరిధిలో మొత్తం కొత్తగా 45 బోర్లు వేయటంతోపాటు, పాతవి 20బోర్లను ఫ్లషింగ్ చేయనున్నట్లు అందోలు–జోగిపేట మున్సిపల్ ఛైర్మెన్ ఎస్.క్రిష్టారెడ్డి తెలిపారు. గురువారం మున్సిపల్ కార్యాలయంలో నూతన పాలకవర్గం సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. ఈసమావేశంలో పలు అంశాలకు సంబంధించి తీర్మానా లు చేశారు. సమావేశంలో మున్సిపల్ వైస్‌ఛైర్మెన్ ఆకుల సత్యనారాయణ (చిట్టిబాబు), కౌన్సిలర్లు కొశికె రాజశేఖర్, తోట్ల రామక్రిష్ణ, అరున్ కుమార్, శ్రీనివాస్, పట్లూరి శివశేఖర్, నాగరత్నంగౌడ్, శోభానారాయణ గౌడ్, కొరబోయిన సరస్వతి, అరుణకుమారి, తిరుమల కల్పన, రాచ కొండ జ్యోతి, గూడెం కల్పన, నేనావత్ మేఘారాణి, కొత్తగొల్ల మాధవి, పైతరగారి ఊర్మిల, బేగరి శశిరేఖ, అల్లె మంజుల, మున్సిపల్ కమీషనర్ రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## చీపునుంత కాంగ్రెస్ గ్రామ కమిటీ ఎన్నిక

**తలకొండపల్లి, మార్చి 25, ప్రభాతవార్త:**
తలకొండపల్లి మండలం చీపునుంత కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షులుగా రామచంద్రారెడ్డి ఎన్నికయ్యారు. మంగళవారం స్థానిక నేతలు సమావేశమై నూతన కమిటీని ఎనుకున్నారు. యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుగా మిగతా శేఖర్, బిసి సెల్ అధ్యక్షులుగా బత్తుల మల్లేష్ గౌడ్, ఎస్సీ సెల్ అధ్యక్షులుగా గోస్కె శ్రీశైలంతో పాటు 60 మందిని కమిటీ సభ్యులకు ఎన్నుకున్నారు. అనంతరం మండల మాజీ అధ్యక్షులు గుజ్జుల మహేష్ మాట్లాడుతూ ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో నూతన కమిటీ సభ్యులు గ్రామంలోని సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గుజ్జుల లక్ష్మమ్మ ఆశన్న, తో పాటు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మైసిగండిలో బ్రహ్మోత్సవాలు

**కడ్తాల్, మార్చి 25, ప్రభతవార్త:**
కడ్తాల్ మండలం మైసిగండి గ్రామంలో గంగా గుళ్ళుగా పిలిచే శివాలయ, రామాలయాల శ్రీరామనవమి బ్రహ్మోత్సవాలు గురువారం ప్రారంభమయ్యాయి. అఖండ జ్యోతి స్థాపన, ధ్వజారోహణం నిర్వహించారు. ఆలయ ట్రస్ట్ ఛైర్మన్ లక్ష్మి శిరోలి పంతు నాయక్, ఈవో స్నేహలత ఆధ్వర్యం వహించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చలువ పందిళ్లు ఏర్పాటుచేశారు. మంచినీటి వసతులు ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ జ్యోతి దంపతులు అరుణ్, ఆర్పీ భాస్కర్, ఆలయ అర్చకులు పాల్గొన్నారు.

## హనుమాన్ చాలీసా పఠనంతో విద్యార్థుల్లో ఏకాగ్రత

**ఘట్‌కేసర్ రూరల్, మార్చి 26, ప్రభాతవార్త:**
పిల్లలకు చదువుతో పాటు ఆధ్యాత్మికత ఎంతో అవసరమని రోటర్ డ్యాం ఇంటర్నేషనల్ స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు కె.రూపారెడ్డి అన్నారు. పోచారం డివిజన్ పరిధిలోని చౌదరిగూడ రోటర్ డ్యాం ఇంటర్నేషనల్ స్కూల్‌లో గురువారం విద్యార్థులతో హనుమాన్ చాలీసా పఠనం చేయిం చారు. చాలీసా పఠనంద్వారా విద్యార్థుల్లో ఏకాగ్రత, ధైర్యం పెంపొం దుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరక్టర్ జి. శ్వేతారెడ్డి, ఒకటి నుండి పదవ తరగతి వరకు గల విద్యార్థులు, ఉపాధాయులు తదిదతరులు పాల్గొన్నారు.

## వైభవంగా రామలింగేశ్వరస్వామి కళ్యాణం

**కీసర, మార్చి26, ప్రభాతవార్త:**
కీసరగుట్ట శ్రీభవానీ శివదుర్గ సమేత రామలింగేశ్వరస్వామి ఆలయలో బుధవారం ఆరుద్ర నక్షత్రాన్ని పురస్కరించుకుని వైభవంగా కల్యాణం నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఆలయ అర్చకులు బల రామశర్మ నేతృత్వం వహించారు.



మల్లికార్జున స్వామి ఆలయ హుండీలు లెక్కిస్తున్న దృశ్యం

## మల్లన్న 13 రోజుల హుండీ లెక్కింపు

### రూ.60,82,771 ఆదాయం

**కొమురవెల్లి, మార్చి 26, ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని శ్రీకొముర వెల్లి మల్లికార్జునస్వామి ఆలయ హుండీలను గురువారం లెక్కించారు. స్వామివారి 13 రోజుల హుండీలను లెక్కించగా రూ.60.82,771 వచ్చినట్లు ఈఓ కృష్ణప్రసాద్ తెలిపారు. అలాగే 36 గ్రాముల మిశ్రమ బంగారం, 2 కిలలో 900 గ్రాములు మిశ్రమ వెండి, 127 విదేశీ కరెన్సీ వచ్చినట్లు వివరించారు. హుండీల లెక్కింపులో ఆలయ ఈవో కృష్ణప్రసాద్, శరభేశ్వర ఆలయ ఈవో రవికుమార్, ఆలయ అధికారులు బుద్ది శ్రీనివాస్, ఆర్.సుదర్శన్, ఎన్.చంద్రశేఖర్, స్థానాచార్య పి.మల్లయ్య, ఆలయ ప్రధాన అర్చకులు మహదేవుని మల్లికార్జున్, ఆలయ,పోలీసు సిబ్బంది, స్వర్ణకారుడు నర్సింహాచారి, ఎస్‌బిఐ బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

## నాచగిరిలో 120 రోజుల హుండీ లెక్కింపు

### -ఆలయానికి రూ.28.73 లక్షల ఆదాయం



నాచగిరి క్షేత్రంలో హుండీ లెక్కిస్తున్న దృశ్యం

**వర్గల్, మార్చి 26 (ప్రభాతవార్త):** మండల పరిధిలోని నాచగిరి శ్రీలక్ష్మీ నృసింహస్వామి క్షేత్రంలో గురువారం 120 రోజులకు సంబంధించిన హుండీని లెక్కించినట్లు ఆలయ చైర్మన్ పి.రవీందర్‌గుప్తా, కార్యనిర్వహణాధికారి బెల్లంకొండ రంగాచారి తెలిపారు. 120 రోజులకుగాను రూ.28 లక్షల 73 వేల 64 రూపాయల ఆదాయం ఆలయానికి సమకూరినట్లు తెలిపారు. హుండీ లెక్కింపులో పర్యవేక్షణ అధికారి బొంతపల్లి ఆలయ కార్య నిర్వహణాధికారి ఉప్పల శశిధర్‌గుప్తా, పాలకమండలి సభ్యులు కొత్తపల్లి శ్రీనివాస్, చందా నాగరాజు, గాలి కిష్టయ్య, కర్రె పద్మ వెంకటేష్, నాయకం శ్రీనివాస్, ఉషా రాజశేఖరశర్మ, జగ్గయ్యగారి శేఖర్‌గుప్తా, సురేందర్ రెడ్డి, సిబ్బంది సుధాకర్, నరేందర్, నర్సింలు, శ్రీ భ్రమరాంబిక సేవా సమితి, శివకేశవ సేవాసమితి సభ్యులు పాల్గొన్నారు.

## అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరు



పోలీసు అదుపులో ఎఐవైఎఫ్ మండల కార్యదర్శి మహేష్

**బెజ్జంకి, మార్చి 26, ప్రభాతవార్త :** కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలో భాగంగా జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తాం అని చేవెళ్ల డిక్లరేషన్ బహిరంగ సభలో అనేకమైన హామీలు ఇచ్చి అమలు చేయకుండా మోసం చేస్తుందని ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి దొంతరవేణి మహేష్ అన్నారు. ఛలో అసెంబ్లీ ముట్టడిలో భాగంగా గురువారం తరలివెళ్లకుండా ముందస్తుగా అరెస్టు చేసి పోలీసుస్టేషన్‌కు తరలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అనేక హామీలు ఇచ్చిన కాంగ్రెస్ సర్కార్ అమలు చేయడంలో పూర్తిగా విఫలమవుతుందన్నారు. జాబ్ క్యాలెండర్ విడుదల చేయకుండా నిరుద్యోగుల జీవితాలతో చెలగాటం ఆడుతుందన్నారు. ఛలో అసెంబ్లీ ముట్టడిలో భాగంగా అక్రమం అరెస్టు చేయడం సరికాదని తీవ్రంగా ఖండించారు.

## హరీష్‌రావు బడాయి మాటలు మానుకో

### కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తు



మాట్లాడుతున్న కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తు

**సిద్దిపేట రూరల్, మార్చి 26, ప్రభాతవార్త :** సిద్దిపేటలో సిఎం రేవంత్ రెడ్డి తనపై పోటీచేసి గెలువాలని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్‌రావు బడాయి మాటలు మాట్లాడుతున్నారని సమయం వచ్చినప్పుడు రేవంత్‌రెడ్డి పోటీ చేస్తారని పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎం.డి.ఇమామ్(అత్తు) అన్నారు. జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో గురువాం ఆయన విలేకరులతో మాట్లాడారు. రేవంత్‌రెడ్డి సిద్దిపేటలో పోటీ చేసినప్పుడు హరీష్‌రావును ఓడించడానికి బాధ్యత కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తీసుకుంటారని తెలిపారు. త్వరలో సిద్దిపేట ప్రజలు కల్వకుంట కుటుంబ వారసత్వానికి చమరగీతం పాడతారని చెప్పారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి రాదని చివరి సిఎం రేవంత్‌రెడ్డేనని హరీష్‌రావు వ్యాఖ్యాలు చేయడం విచిత్రంగా ఉందన్నారు.వచ్చే ఎన్నికల్లోనూ బిఆర్ఎస్ అధికారంలోకి రాదని మళ్లీ పదేళ్లు కాంగ్రెస్ పార్టీని సిఎంగా రేవంత్‌రెడ్డిని ప్రజలు దీవించడానికి సిద్దంగా ఉన్నారని తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేస్తూ కాంగ్రెస్ సర్కార్ ప్రజాపాలన సాగిస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కాంగ్రెస్ సర్కార్‌తోనే సాధ్యమవుతుందాన్నరు. వచ్చే ఎన్నికల్లో సిద్దిపేట గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరవేసి తీరుతుందన్నారు.సమావేశంలో పార్టీ నాయకులు మధు, గయాజుద్దీన్, అర్షద్, నజ్జు, విజయ్ డానియల్, బాబా ఫరీద్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు క్రీడా సామాగ్రి పంపిణీ

**రాయపోల్, మార్చి 26 (ప్రభాతవార్త):** మండల పరిధిలోని ఎల్కల్ గ్రామ యూత్ సంఘ సభ్యులు గ్రామంలోని ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు క్రికెట్ కిట్‌తోపాటు వాలీబాల్ క్రీడా సామాగ్రిని గురువారం అందజేశారు. ఈ సందర్భంగా యూత్ సంఘ సభ్యులు నరేష్‌గౌడ్, స్వామి, మనోజ్‌గౌడ్, రతన్, బాలేష్, పవన్‌లు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని అన్నారు. విద్యార్థులు క్రీడలపై దృష్టి సారించాలనే ఉద్దేశంతోనే క్రీడా సామాగ్రిని అందజేయడం జరిగిందన్నారు. ప్రధానోపాధ్యాయుడు నాగభూషణం మాట్లాడుతూ విద్యార్థుల క్రీడా ప్రతిభను పెంపొందించడానికి కృషి చేస్తున్న గ్రామ యూత్ సంఘ సభ్యు లను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నరసింహ, నరేష్, కరుణాకర్, ఆండాలు, మహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీసీతారాముల కళ్యాణానికి ముస్తాబైన ఆలయం

**నంగునూర్, మార్చి 26,ప్రభాతవార్త :** మండలంలోని తిమ్మాయిపల్లి, కోనాయిపల్లి, కొండ పాకమండలం బందారం మూడు గ్రామాల శివారులో వెలసిన శ్రీగరుడా ఆంజనేయస్వామి దేవాలయంలో ఈనెల 27న శ్రీరామ నవమి పురస్కరించుకొని శ్రీసీతారాముల కళ్యాణ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించడం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. కళ్యాణం అనంతరం భక్తులకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించనున్నారు. ఈవేడుకను నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. మూడు గ్రామాల ప్రజలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆలయ ధర్మకర్త బెజగం నర్మద-రవీంద్రప్రసాద్ కోరారు.

**తెలంగాణలో 74 అడుగుల గరుడ అంజనేయ విగ్రహం**

తెలంగాణలోని మొదటి 74 అడుగుల హనుమాన్ విగ్రహం నిర్మించి ఏడాది క్రితం ప్రాణప్రతిష్ట చేయడం జరిగింది. ఈ చింతగట్టు గరుడా అంజనేయ ఆలయం సిద్దిపేట జిల్లాలోనే ఎంతో ప్రసిద్ది పొందింది. తెలంగాణలోని వివిధ జిల్లాల నుంచి భక్తులు పెద్దసంఖ్యలో వచ్చి స్వామివారిని దర్శించుకుంటారు. గరుడ ఆంజ నేయస్వామితోపాటు శ్రీలక్ష్మీ నరసింహస్వామి ఆల యం బండ సొరికేలో వెలిసింది. ఈ ఆలయంలో పూర్వం రోజుల్లో మునులు తపస్సు చేసేవారని గ్రామ పెద్దలు చెబుతుంటారు. ఈ ఆలయానికి క్షేత్ర పాలకునీగా 18 అడుగుల పెద్ద నాగుపాము ప్రతి అమావాస్య, పున్నమికి ఆలయ ప్రాంగణం లోకి రావడం జరుగుతుందని గ్రామ ఆలయ పెద్దలు చెబుతుంటారు.



సీతారాముల కళ్యాణానికి ముస్తాబైన గరుడ ఆంజనేయస్వామి దేవాలయం





కొడకండ్ల సబ్‌స్టేషన్ వద్ద ధర్నా చేస్తున్న ఆర్టిజన్ కార్మికులు

## ఆర్టిజన్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

**గజ్వేల్ టౌన్, మార్చి 26 (ప్రభాతవార్త):** విద్యుత్ సంస్థలో పనిచేస్తున్న ఆర్టిజన్ కార్మికుల విద్యార్హత ఆధారంగా కన్వర్షన్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం జేఏసి పిలుపు మేరకు కొడకండ్ల 400 కెవి సబ్‌స్టేషన్ గేటు వద్ద ఆర్టిజన్ కార్మికులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల ముందు సిఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఏర్పడినతర్వాత ఆర్టిజన్ సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇచ్చారని, ఇప్పుడు మా సమస్యలు పట్టించుకోవడంలేదని వాపోయారు. ఆర్టిజన్ కార్మికుల సమస్యలను పట్టించుకొని తమకు న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్‌చేశారు. ఈకార్యక్రమంలో విష్ణువర్ధన్, శ్రీకాంత్, జైపాల్, సంజీవ్, శ్రీనివాస్, గణేష్, గిరిబాబు, సాగర్, బాబు, హరీష్, రవి, రమేష్, కనకయ్య, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## బాల మేళాతో అంగన్‌వాడీ కేంద్రాలు బలోపేతం

**ధూళిమిట్ట, మార్చి 26, ప్రభాతవార్త :** బాల మేళా కార్యక్రమాల ద్వారా అంగన్‌వాడీ కేంద్రాలు బలోపేతం అవుతాయని సర్పంచ్ గునుకుల లీలా జగన్మోహన్‌రెడ్డి అన్నారు. ధూళిమిట్టలోని రైతువేదికలో గురువారం రిలయన్స్ ఫౌండేషన్, క్రై ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో బాలమేళా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సర్పంచ్ మాట్లాడుతూ ఆటపాటల ద్వారా చిన్నారులలో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీయడానికి బాలమేళా ఎంతో దోహదపడుతుందన్నారు. ఆటపాటలద్వారా చిన్నారులకు విద్యను అందించడంవల్ల వారిలో అభ్యసన సామర్థం పెంపొందుతుందని తెలిపారు. ఈ సందర్భంగా చిన్నారులు చేసిన నృత్యాలు ఆటపాటలు అందరినీ ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ఉప సర్పంచ్ తుషాలపురం రాజు, బిసి నవత, సిఆర్పి నారదాసు ఉమాదేవి, వార్డ్ సభ్యులు ఆలేటి లత, మన్నెం కవిత, సిరబోయిన తిరుపతి, పోతరాజు కనకయ్య, గుంటిపల్లి నగేష్, అంగన్వాడీ కార్యకర్తలు భవాని, లక్ష్మి, రజిత తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు అందజేత

**మర్కుక్, మార్చి 26 (ప్రభాతవార్త):** మండల పరిధిలోని శివారువెంకటాపూర్ గ్రామానికి చెందిన వడ్డరి ఎల్లయ్య ప్రైవేట్ ఆసుపత్రి ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేసుకోగా మంజూరైన రూ.20వేల చెక్కును గురువారం సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు, స్థానిక సర్పంచ్ తుమ్మల కనకయ్యముదిరాజ్, మాజీ ఎంపిపి పాండుగౌడ్, మాజీ జెడ్‌పిటిసి రామచంద్రం, మాజీ వైస్ ఎంపిపి బాల్‌రెడ్డి లబ్ధిదారునికి అందజేశారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ మానస ప్రకాష్, వార్డు సభ్యులు పర్వతాలు, మహిపాల్, కిష్టయ్య, దయానంద్, మహేష్, కుమార్, నాగరాజు, రాజు, జహంగీర్, రాజు, కరుణాకర్, మహేష్, కుమార్, యాదగిరి పాల్గొన్నారు.

## రైతుల ఆర్థికాభివృద్ధికి ఆయిల్‌ఫాం సాగు దోహదం

**నర్సాపూర్ రూరల్, మార్చి 26,ప్రభాతవార్త:** రైతుల ఆర్థికాభివృద్ధికి ఆయిల్‌ఫాం సాగు ఎంతగానో దోహదపడుతుందని, ఆయిల్‌ఫాం సాగుతో నీటిని ఆదా చేయడంతోపాటు అంతర పంటల సాగు ద్వారా మరింత ఆదాయం వస్తుందని మండల వ్యవసాయాధికారి దీపిక అన్నారు. గురువారం మండల పరిధి హన్మంతాపూర్ గ్రామంలో సూరారం నర్సింలుకు చెందిన 1.20 ఎకరాల జామ తోటలో ఆయిల్ ఫామ్ మొక్కలను నాటారు. వారు మాట్లాడుతూ ఈ పంట సాగుకు ప్రభుత్వం సబ్సిడీ రూపంలో 200 రూపాయలు ఉన్న మొక్కలను 20 రూపాయలకు అందజేయడం జరుగుతుందని, డ్రిప్ సబ్సిడీ ఎస్సీ ఎస్టీ రైతులకు 100 గానూ జనరల్ రైతులకి 90 వరకు రాయితీ ఇస్తున్నట్లు తెలిపారు. ఆయిల్ పామ్ సాగు ప్రోత్సహించే దిశగా రైతు భరోసా తో పాటు ప్రభుత్వం అంతర పంటలు వేసుకోవడానికి ఎకరానికి 2100, ఎరువులకు 2100 రూపాయలు అందించడం జరుగుతుందన్నారు. ఆయిల్ పామ్ పంట వేసుకోవడం వల్ల మంచి రాబడి పొంది రైతులు అభి వృద్ధి చెందడానికి వీలవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో టెక్నికల్ వ్యవసాయ అధికారి శ్రీదేవి, లీవ్‌ఫామ్ రిసోర్సెస్ కంపెనీ టెక్నికల్ పర్సన్ అజయ్ పాల్గొన్నారు.

## సిసి కెమెరాలపై గ్రామస్తులకు అవగాహన

**కొండపాక, మార్చి 26, ప్రభాతవార్త :**

కుకునూరుపల్లి మండల పరిధిలోని తిప్పారం గ్రామంలో సర్పంచ్ అకుల భద్రప్ప అధ్వర్యంలో కుకునూరుపల్లి ఇన్‌చార్జి ఎస్సై అయేషా ఫాతిమా గ్రామస్తులకు సిసి కెమెరాల ఆవశ్యకత వాటి ఉపయోగాలపై అవగహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాల్లో సిసి కెమెరాల ఏర్పాటువల్ల కలిగే ప్రయో జనాలను వివరించారు. అంతకు ముందు ఇంచార్జి ఎస్సైకి సర్పంచ్ మొక్కను అందించారు. కార్యక్రమంలో తొగుట సిఐ లతిఫ్, కుకునూరుపల్లి ఎస్సై శ్రీనివాస్, పంచాయతీ పాలకవర్గం సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



వరి పంటకు ట్యాంకర్ ద్వారా నీటిని పడుతున్న రైతు లక్ష్మణ్

## పంట పొలాలకు అందని నీరు..ఆందోళనలో రైతులు

**చిన్నశంకరంపేట,మార్చి 26,ప్రభాతవార్త:** అరుగాలం కష్టించి పనిచేసే అన్నదాతకు నీటి కష్టాలు తప్పడం లేదు. పొట్ట దశలో ఉన్న వరి పంటలకు నీరు సరిపోవడం లేదు. ఫలితంగా అనేక చోట్ల పంట పొలాలు ఎండి పోతున్నాయి. పంట చేతికొచ్చే సమయానికి నీళ్ల లేకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మండల పరిధి మల్లుపల్లికి చెందిన రైతు లక్ష్మణ్ తనకున్న ఎకరన్నర పొలంలో వరి పంటను వేశాడు. బోరు బావి ఎండిపోవడంతో గత్యంతరం లేక ట్యాంకర్ ద్వారా వరి పంటకు నీళ్ల పడుతున్నాడు. మరో 15 రోజుల్లో వరి పంట చేతికి అందుతుందని, ఇంతలోనే బోరు బావి ఎండిపోయిందని రైతు ఆవేదన వ్యక్తం చేశాడు. ట్యాంకరుకు రూ. 500 నుండి 800 వరకు ఖర్చు అవుతుందని తెలిపాడు.

## సమస్యల పరిష్కారంలో అధికారులు విఫలం

### కౌన్సిలర్ పులిమామిడి మమత



మున్సిపల్ సమావేశంలో పాల్గొన్న కౌన్సిలర్ పులిమామిడి మమత

**సదాశివపేట మార్చి 26 ప్రభాతవార్త :** సదాశివపేట మున్సిపాలిటీ పరిధిలోని 12వ వార్డు సమస్యలపై కౌన్సిలర్ పులిమామిడి మమత గురువారం నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో అధికారులను నిలదీశారు. 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన ఆదాయవ్యయాల బడ్జెట్‌ను సమర్పించేందుకు ఈ సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు ఆమె తెలిపారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, వార్డులో డ్రైనేజీ, రోడ్లు, తాగునీటి సమస్యలు తీవ్రంగా ఉన్నాయని, ప్రజలు రోజూ ఇబ్బందులు పడుతున్నప్పటికీ అధికారులకు ఎన్నిసార్లు వినతిపత్రాలు అందజేసినా సరైన స్పందన లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని నిధుల వినియోగం జరగాలని, అవసరం లేని ప్రతిపాదనలతో ప్రజాధనాన్ని వృథా చేయవద్దని సూచించారు. అలాగే రేజింతల్ గ్రామ శివారులో ప్రభుత్వం కేటాయించిన 5 ఎకరాల స్థలంలో స్టేడియం నిర్మాణాన్ని వేగవంతం చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని కోరారు.రాబోయే ఎండాకాలాన్ని దృష్టిలో పెట్టుకొని తాగునీటి కొరత రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులను విజ్ఞప్తి చేశారు. ప్రజల నుంచి వచ్చే వినతులు కేవలం కాగితాలకే పరిమితం అవుతున్నాయని, వాటి అమలులో అధికారులు విఫలమవుతున్నారని పలువురు కౌన్సిలర్లు అభిప్రాయపడ్డారని మమత పేర్కొన్నారు.

## ఇసుక అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు

**కొల్చారం మార్చి 26 ప్రభాతవార్త :** మండల పరిధిలో ఇసుక అక్రమంగా తరలిస్తే కఠిన చర్యలు తప్పవని తహసీల్దార్ శ్రీనివాస్‌చారి, ఎస్సై అహ్మద్ మోహియొద్దీన్ హెచ్చరించారు. జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్ ఆదేశాల మేరకు గురువారం కొంగోడు, తుక్కాపూర్ గ్రామాల్లోని ఇసుక రీచ్‌లను అధికారులు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని మంజీర పరివాహక ప్రాంతం, హల్దీ వాగు పరివాహక ప్రాంతాల నుంచి ట్రాక్టర్లు, టిప్పర్ల ద్వారా అనుమతి లేకుండా ఇసుక తరలిస్తున్నట్లు సమాచారం అందిందన్నారు. అక్రమ ఇసుక రవాణా చట్టరీత్యా నేరమని స్పష్టం చేశారు.ఇసుక అవసరమున్న వారు నేరుగా తహసీల్దార్ లేదా సంబంధిత పంచాయతీ కార్యదర్శిని సంప్రదించి, ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇసుక యాప్ ద్వారా మాత్రమే ఇసుకను పొందాలని సూచించారు. అధికారుల అనుమతి లేకుండా ఇసుక తరలించే వారిపై కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.





కొంగోడులో ఇసుక రీచ్‌ను పరిశీలిస్తున్న అధికారులు

## విద్యార్థులకు పరీక్ష సామాగ్రి పంపిణీ

**చిన్నకోడూరు, మార్చి 26,ప్రభాతవార్త :** మండల పరిధిలోని అల్లీపూర్ గ్రామంలోని ప్రాథమిక ఉన్నత పాఠశాలలో యువ నాయకులు వంగ రాజేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో కప్పెర రమేష్‌రెడ్డి విద్యార్థులను ప్రోత్సహించడానికి పరీక్ష సామాగ్రిని పంపించగా సర్పంచ్ కుంబాల మణెమ్మ లాలయ్య పంపిణీ చేశారు. వంగ రాజేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఇలాంటి కార్యక్రమాలు మరెన్నో చేసుకోవడానికి అస్కారం ఉందన్నారు. ప్రభుత్వ పాఠశాల్లోనే నాణ్యమైన విద్య అందుతుందన్నారు. ప్రభుత్వ పాఠశాలను సద్వినియోగం చేసుకొని ఉన్నతస్థానాలకు చేరుకోవాలన్నారు. కార్యక్రమంలో పాలకవర్గం సభ్యులు శానగొండ రాజు, దార శోభ,బోయిని శిల్పా సునీల్,కప్పెర రోజా, కొత్తకొండ మూర్తి, అక్కి తిరుపతి, తల్లిదండ్రులు నరసింహులు, అజయ్,శ్రీనివాస్, పరుశరాములు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

**హుస్నాబాద్ రూరల్ , మార్చి 26, ప్రభాతవార్త :** పట్టణంలోని 13వ వార్డుకు చెందిన పిట్టల బుచ్చయ్య గురువారం మృతి చెందాడు. అతడి మృతిపట్ల కౌన్సిలర్ బొల్లి శ్రీనివాస్ సంతాపం వ్యక్తం చేశారు. అనంతరం మృతుడి కుమారుడు పిట్టల రమేష్‌ను పరామర్శించి, అంత్యక్రియల నిమిత్తం రూ. 6వేలు అందజేశారు. కష్టకాలంలో కుటుంబానికి అండగా ఉంటానని కౌన్సిలర్ భరోసా ఇచ్చారు. మున్సిపల్ ఎన్నికల సందర్భంగా ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు చనిపోయిన వారి అంత్యక్రియలకు ఖర్చుల కోసం సహాయం అందించడం జరుగుతుందని కౌన్సిలర్ శ్రీనివాస్ అన్నారు.

## పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు

**ధూళిమిట్ట, మార్చి 26, ప్రభాతవార్త :** మండలంలోని హనుమ తండా గ్రామ పంచాయతీలో గురువారం పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను సర్పంచ్ బాదావత్ లలిత శ్రీనివాస్‌నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ పశువులలో సంక్రమించే గాలికుంటు వ్యాధిపట్ల రైతులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో వెటర్నరీ డాక్టర్ వినయ్, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## నేరాల నియంత్రణకు సిసి కెమెరాలు కీలకం : సిఐ





సిసి కెమేరాలు ప్రారంభిస్తున్న దృశ్యం

**అక్కన్నపేట, మార్చి 26, ప్రభాతవార్త :** నేరాల నియంత్రణకు సిసి కెమెరాలే కీలకం అని సిఐ కొండ్ర శ్రీను అన్నారు. అక్కన్నపేట మండలం నందారం గ్రామంలో దాత కర్ర బుచ్చిరెడ్డి సహకారంతో గ్రామంలోని ప్రధాన కూడళ్లు, రహదారులపై ఏర్పాటు చేసిన సిసి కెమెరాలను హుస్నాబాద్ సిఐ కొండ్ర శ్రీను, అక్కన్నపేట ఎస్ఐ చాతరాజు ప్రశాంత్ ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నేటి ఆధునిక కాలంలో నేరాల రూపురేఖలు మారుతున్న నేపథ్యంలో సీసీ కెమెరాలు పోలీసులకు కీలక ఆధారాలుగా నిలుస్తున్నాయన్నారు. ఎస్ఐ ప్రశాంత్ మాట్లాడుతూ, ప్రజల సహకారం ఉంటేనే భద్రతా వ్యవస్థ మరింత బలపడుతుందన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ సుగుర్తి శ్రీలతబాలరాజు, ఉపసర్పంచ్ లింగాల కనుకయ్య, పంచాయతీ కార్యదర్శి తిరుపతి, గ్రామ పాలనాధికారి రాజు, వార్డు సభ్యులు నవీన్, మమత, తాడూరి బాలవ్వ, గ్రామ పెద్దలు, యువత పాల్గొన్నారు.

## రేణుకఎల్లమ్మ ఆలయ హుండీ ఆదాయం రూ. 1.29 లక్షలు



ఎల్లమ్మ తల్లి దేవాలయంలో హుండి లెక్కింపు దృశ్యం

**హుస్నాబాద్ టౌన్, మార్చి 26, ప్రభాతవార్త :** పట్టణంలోని శ్రీరేణుక ఎల్లమ్మ దేవాలయంలో గురువారం హుండీ లెక్కింపు నిర్వహించారు. గత మూడు మాసాలకుగాను భక్తులు సమర్పించిన కానుకలను లెక్కించగా రూ. 1,29,860 ఆదాయం వచ్చినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి పి.కిషన్ రావు తెలిపారు. దేవాదాయ ధర్మాదాయ శాఖ పర్యవేక్షకులు కె.శ్రీధర్‌రెడ్డి పర్యవేక్షణలో ఈ లెక్కింపు ప్రక్రియ పారదర్శకంగా జరిగింది. కార్యక్రమంలో గోమాత సేవా సమితి సభ్యులు, దేవాలయ అర్చక సిబ్బంది, పొట్లపల్లి దేవాలయ సిబ్బంది, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. భక్తులు తమ మొక్కుల రూపంలో సమర్పించిన నగదును అధికారులు లెక్కించి, దేవాలయ ఖాతాలో జమ చేసినట్లు ఈఓ పేర్కొన్నారు.

## పాములపర్తిలో చలివేంద్రం ప్రారంభం

**మర్కుక్, మార్చి 26 (ప్రభాతవార్త):** మండల పరిధిలోని పాములపర్తి గ్రామంలో సామాజిక కార్యకర్త, సేవా ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు తాండ బాలకృష్ణగౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని గురువారం ఎస్ఐ దామోదర్ ఫ్లాష్ ప్రేమ్ బృందంతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేసవిలో ఎండ తీవ్రత ఎక్కువగా ఉందని, ప్రజల దాహార్తిని తీర్చడంలో చలివేంద్రాలు ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. సామాజిక సేవా ఫౌండేషన్ చైర్మన్ బాలకృష్ణగౌడ్ చేస్తున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమని పేర్కొన్నారు. అనంతరం బాలకృష్ణగౌడ్ మాట్లాడుతూ తన తండ్రి తాండ మల్లయ్యగౌడ్ జ్ఞాపకార్థం ప్రతి సంవత్సరం చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ రవీందర్, కానిస్టేబుల్ ఉపేందర్ పాల్గొన్నారు.

## గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు కృషి

### -సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు తుమ్మల కనకయ్య

**మర్కుక్, మార్చి 26 (ప్రభాతవార్త):**

అందరి సహకారంతో గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు, సర్పంచ్ తుమ్మల కనకయ్య ముదిరాజ్ తెలిపారు. గురువారం మండల పరిధిలోని శివారువెంకటాపూర్ గ్రామంలో ఎన్ఆర్ఈజీఎస్ నిధులు రూ.4 లక్షల వ్యయంతో చేపట్టిన సిసి రోడ్డు పనులను మాజీ ఎంపిపి పాండుగౌడ్, మాజీ జెడ్‌పిటిసి రామచంద్రం, మాజీ వైస్ ఎంపిపి బాల్‌రెడ్డితో కలిసి సర్పంచ్ కనకయ్య కొబ్బరి కాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి పారిశుద్ధ్యం, వీధి దీపాలు, మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి పెట్టనున్నట్లు తెలిపారు. శివారువెంకటాపూర్‌ను జిల్లాలోనే ఆదర్శ గ్రామంగా నిలబెట్టేందుకు కృషి చేస్తానని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మానస ప్రకాష్, గ్రామ కార్యదర్శి నవ్య, పాలకవర్గ సభ్యులు యాదమ్మ, సత్యనారాయణ, పర్వతాలు, కిష్టయ్య, దయానంద్, మహేష్ కుమార్, నాగరాజు, రాజు, జహంగీర్, కరుణాకర్, ప్రవీణ్ పాల్గొన్నారు.

# అభివృద్ధిలో సిద్దిపేట జిల్లాకు ఎన్నో అవార్డులు రివార్డులు

### టిఎన్జీవోస్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పరమేశ్వర్, విక్రమ్‌రెడ్డి

**సిద్దిపేట రూరల్, మార్చి 26, ప్రభాతవార్త :**

రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రభుత్వ ఉద్యోగులు అహర్నిశలు పనిచేస్తున్నారని...తెలంగాణ రాష్ట్రం దేశంలోనే అన్ని రంగాల్లో అత్యున్నతంగా ఉండాలని... ప్రభుత్వరంగ సంస్థలను పటిష్టంగా ఉండాలని కృషి చేయడం జరుగుతుందని నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు గ్యాదరి పరమేశ్వర్, కార్యదర్శి కోమాండ్ల విక్రమ్‌రెడ్డి అన్నారు. తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ యూనియన్ జిల్లాకార్యవర్గ సమావేశం గురువారం జిల్లా కేంద్రంలోని పబ్లిక్ సర్వెంట్ వెల్ఫేర్ అసోసియేషన్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ, రాష్ట్ర వ్యాప్తంగా జిల్లాకు అభివృద్ధిలో ఎన్నో అవార్డులు రివార్డులు వచ్చాయన్నారు. జిల్లా ఉద్యోగులు ఇతర జిల్లాలకు ఆదర్శంగా పని చేస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి నిరుపేదకు అందేలా కృషి చేయడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా పలు తీర్మానాలు చేశారు. ప్రభుత్వ ఉద్యోగులకు పెండింగ్‌లో ఉన్న కరువు బత్యాన్ని ఒకే విడతలో ప్రకటించాలని ప్రభుత్వాన్ని కోరడానికి రాష్ట్ర నాయకత్వం చొరవ తీసుకోవాలని ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. ప్రభుత్వ ఉద్యోగులకు రాష్ట్ర వ్యాప్తంగా బకాయిలుగా ఉన్న సొమ్మును ఏక కాలంలో చెల్లించాలని, పదవి విరమణ చేసిన ప్రభుత్వ ఉద్యోగులకు రిటైర్మెంట్ బకాయిలను వెంటనే చెల్లించాలని, కొత్త పెన్షన్ విధానాన్ని రదు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని తీర్మాణం చేశారు. పంచాయతీరాజ్‌శాఖ తో పాటు వివిధశాఖల్లో ఖాళీగా ఉన్న పోస్టులను పదోన్నతుల ద్వారా భర్తీచేయాలన్నారు. సిద్దిపేట జిల్లాను చార్మి నార్‌జోన్‌లో కలపాలని తీర్మానిం చారు. సమావేశంలో టిఎన్జీవో ప్రతినిధులు పాల్గొన్నారు.





మాట్లాడుతున్న పరమేశ్వర్

వార్త VAARTHA CLASSIFIEDS CLASSIFIEDS వార్త VAARTHA CLASSIFIEDS

**LOST OF PASSPORT**

★ I, Pradeep Kumar Madikonda S/o Nagamallaiah Madikonda R/o H.No. A-2, Prakruthi Nivas, Annaram (Vill), Gummadidala (Municipal), Sangareddy (Dt) T.S. while I am driving I Lost My Original passport bearing No. E6711659. If found Cont: 9666385661.

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

# చక్రియాలలో శిలువ ఏర్పాటుపై

## చెలరేగిన వివాదం



-ఘర్షణ పడ్డ బిసి, ఎస్సీ వర్గాలు
-అంగీకార పత్రంలో ఇరువర్గాల రాజీ

చక్రియాలలో శిలువ ఏర్పాటుపై ఇరువర్గాల మధ్య ఘర్షణ దృశ్యం

**చౌటకూరు, మార్చి 26, ప్రభాతవార్త:**
మండల పరిధిలోని చక్రియాల గ్రామంలో శిలువ ఏర్పాటు విషయంలో బిసి, ఎస్సీ వర్గాల మధ్య గురువారం ఘర్షణ చోటుచేసుకుంది. ఉదయం నుంచి పొద్దుపోయే వరకు ఇరువర్గాలు గొడవలు పడ్డారు. ఇరువర్గాలు ఘర్షణ పడుతుండటంతో ఎప్పుడు ఏం జరుగుతుందో అన్న ఆందోళన ప్రజల్లో నెలకొంది. ఇందుకు సంబంధించి పూర్తి వివరాల్లోకి వెళితే... చక్రియాల గ్రామానికి వెళ్లే రహదారికి కుడి పక్కన మంజీరా రిజర్వాయర్‌కు వెళ్లే కూడలివద్ద ప్రభుత్వ స్థలంలో బిసి యువకులు మూడేళ్ల క్రితం చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహం ఏర్పాటుకు ప్లాట్ ఫాం దిమ్మెను నిర్మించారు. గ్రామానికి చెందిన ఎస్సీ వర్గానికి చెందినవారు సదరు స్థలానికి కొంత దూరంలో అప్పట్లోనే చిన్న సైజుతో కూడిన శిలువను ఏర్పాటు చేశారు. గత నెలలో బిసి వర్గానికి చెందినవారు శివాజీ మహారాజ్ విగ్రహాన్ని ఆవిష్కరణ చేశారు. ఎస్సీ వర్గాలు చిన్నసైజులో ఉన్న శిలువ స్థానంలో గురువారం పెద్దసైజులో ఉన్న శిలువను ఏర్పాటు చేసేందుకు ప్రయత్నాలు మొదలుపెట్టారు. పెద్దసైజులో శిలువను ఏర్పాటుచేస్తున్నారని తెలుసుకున్న బిసి వర్గాల యువకులు శిలువ ఏర్పాటును అడ్డుకోవడంతో ఎస్సీ వర్గాలవారు పెద్దసంఖ్యలో చేరుకోవడంతో గొడవ ముదిరి ముదిరి తోపులాటలు, అరుపులు, కేకలతో ఆప్రాంతమంతా ఉద్రిక్తంగా మారింది. విషయం తెలుసుకున్న గ్రామ సర్పంచి అనసూజ భర్త రాజశేఖర్, ఉప సర్పంచి నార్సింగ్ మొగులయ్య ముదిరాజ్‌లు గ్రామ ప్రముఖులతో సంఘటన స్థలానికి చేరుకుని ఇరు వర్గాలను సముదాయించే యత్నంచేసినా ప్రయోజనం లేకుండాపోయింది. విషయం పోలీసు ఠాణా మెట్లెక్కడంతో పుల్కల్ ఎస్ఐ విశ్వజన్, తహసీల్దార్ నామాల కిష్టయ్య, గిర్దవార్ ప్రమోద్ కుమార్, రెవిన్యూ, పోలీసు సిబ్బందితో సదరు ప్రాంతానికి చేరుకుని పరిస్థితి సమీక్షించి ఇరు వర్గాల మధ్య రాజీ కుదుర్చితే కొత్తగా ఏర్పాటు చేసిన పెద్దశిలువ ప్రాంతంలో ఎలాంటి ఇతర నిర్మాణాలు చేయవద్దని సూచించగా, ఇరు వర్గాలు రాజీపడటంతో ఉద్రిక్తత సమసిపోయి, ప్రశాంత వాతావరణం నెలకొంది.

## నల్లపోచమ్మ ఆలయ ఆదాయం రూ.4.42 లక్షలు



శ్రీనల్లపోచమ్మ ఆలయహుండీ లెక్కింపు నిర్వహిస్తున్న దృశ్యం

**కౌడిపల్లి, జనవరి 26, ప్రభాతవార్త:**
తునికి గ్రామశివారులో వెలసిన శ్రీనల్లపోచమ్మ ఆలయహుండీ ఆదాయం రూ.4.42లక్షలు వచ్చినట్లు ఆలయ ఇంచార్జి ఈవో రంగారావు తెలిపారు. గురువారం ఉదయం కూచన్‌పల్లి శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయ ఈవో వి.శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా విచ్చేయగా ఆయనసమక్షంలో, శ్రీనల్లపోచమ్మ ఆలయ ఇంచార్జి ఈవో రంగారావు ఆధ్వర్యంలో ఆలయహుండీ లెక్కింపు కార్యక్రమం నిర్వహించారు. గడిచిన రెండునెలల 17రోజులకుగాను నల్లపోచమ్మ ఆలయహుండీ ఆదాయం రూ.4,42,022 వచ్చాయి. కార్యక్రమంలో ఈయనతోపాటు గ్రామ సర్పంచి ధనలక్ష్మి శేఖర్, ఉపసర్పంచి మధుసూధన్ గౌడ్, ఆలయ జూనియర్ అసిస్టెంట్ వెంకట్‌రెడ్డి, ఆలయ ప్రధన అర్చకులు శివప్ప, రాజేశ్, గ్రామపెద్దలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల భవనాలు ఆక్రమిస్తే కఠిన చర్యలు

-మండల విద్యాధికారి హెచ్చరిక

**సిర్గాపూర్, మార్చి 26, ప్రభాతవార్త:**
ప్రభుత్వపాఠశాల భవనాలు కూల్చినా, ఆక్రమించినా కఠినచర్యలు తప్పవని మండల విద్యాధికారి హెచ్చరించారు. పాఠశాలకు సంబంధించిన స్థలం ఖాళీగా, నిరుపయోగంగా ఉన్నా సదరుస్థలాన్ని ఎవరూ ఆక్రమించవద్దని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల స్థలాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రజలపైనే ఉంటుందని మండలవిద్యాధికారి ప్రజలకు సూచించారు. మండల పరిధిలోని గరిడేగ్రామంలో పాతపాఠశాల భవనాన్ని కొందరు ఆక్రమించుకునేందుకు కుట్రలు పన్నుతున్నారని, ఆక్రమణదారులు తమ ప్రయత్నాలకు స్వస్తి పలకాలని మండలవిద్యాధికారి సూచించారు.

## మహిళలకు అవగాహన కల్పిస్తున్న జిల్లా మహిళా శిశు సంక్షేమశాఖ అధికారిణి



జిల్లా మహిళా శిశు సంక్షేమశాఖ అధికారిణి లలితకుమారి

**ఝరాసంగం, మార్చి 26, ప్రభాతవార్త:**
మహిళల భద్రత, సంక్షేమం, శిశు అభివృద్ధి కోసం అమలుచేస్తున్న పోష్ యాక్ట్, ఐసిడిఎస్ సేవలపై గురువారం జిల్లా మహిళా శిశు సంక్షేమశాఖ అధికారిణి లలితకుమారి అన్నారు. మహిళలు తమ హక్కులపై అవగాహన కలిగి ఉండాల్సిన అవసరం ఉందన్నారు. ఉద్యోగస్థలాల్లో మహిళలకు రక్షణ కల్పించడమే లక్ష్యంగా పోష్ యాక్ట్ అమలవుతోందన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా పౌష్టికాహారం, టీకాలు, ఆరోగ్య పరీక్షలు, ప్రీ-స్కూల్ విద్య లాంటి సేవలు అందుతున్నాయని గుర్తుచేశారు. గ్రామాల్లో మహిళల భద్రత, సంక్షేమ పథకాలు, పిల్లల అభివృద్ధిపై కార్యక్రమాలు అమలు చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపిడిఓ మంజుల, జిల్లా సమన్వయకర్త పల్లవి, సూపర్‌వైజర్ రాధ తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు ఒక న్యాయం పెద్దలకు ఒక న్యాయమా?

-బడా బాబులకు, రాజకీయ నాయకులకు కొమ్ముకాస్తున్న మున్సిపల్ అధికారులు
-షటర్లు వేసుకున్న వారిని వదిలేసి తోపుడుబండ్ల వాళ్లని తొలగిస్తారా?
-సిపిఎం నాయకులు నాయిని నరసింహారెడ్డి

**అమీన్‌పూర్, మార్చి 26, ప్రభాతవార్త:**
పేదలకు ఒక న్యాయం, పెద్దలకు ఒక న్యాయమా అని మున్సిపల్ అధికారుల తీరుపై సిపిఎం నాయకులు నాయిని నరసింహారెడ్డి మండిపడ్డారు. బడాబాబులకు, రాజకీయనాయకులకు మున్సిపల్ అధికారులు కొమ్ముకాస్తున్నారని అన్నారు. మండే మార్కెట్లో పేదలు వేసుకున్న తోపుడుబండ్ల దుకాణాలను తొలగించడం దుర్మార్గమన్నారు. ప్రభుత్వ స్థలాలు, చెరువులు, కుంటలలో నిర్మాణాలుజరుగుతున్నా పట్టించుకోవడం లేదన్నారు. రాజకీయ నాయకులు, అధికారుల అండదండలు ఉన్నవారిని పకడ్బందీగా షట్టర్లు వేసుకుని వ్యాపారం చేస్తున్నవారిని వదిలిపెట్టి, కూటికోసం కుటుంబం పోషణకోసం ఎవరిమీద ఆధారపడకుండా తోపుడుబండ్లు పెట్టుకొని, మామూలు పరిధులు కట్టుకొని బతుకు ఈడుస్తున్న చిరు వ్యాపారులపై మున్సిపల్ అధికారులు ప్రతాపం చూపించారని విమర్శించారు. చిరు వ్యాపారుల దుకాణాలను తొలగించిన అధికారులు, డబ్బాలు వేసుకుని పెద్ద ఎత్తున వ్యాపారంచేస్తున్న వాటినెందుకు తొలగించలేదో సమాధానం చెప్పాలని మున్సిపల్ అధికారులను ఆయన ప్రశ్నించారు.

## సంత వేలం పాట వాయిదా..?

**నార్సింగి, మార్చి 26, ప్రభాతవార్త:**
నార్సింగి మండలకేంద్రంలో గురువారం జరగాల్సిన తైబజార్ (వారాంతపు సంత) వేలం వాయిదా పడినట్లు పంచాయతీ కార్యదర్శి నాగభూషణం తెలిపారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి మాట్లాడుతూ 2026-27 ఆర్థిక సంవత్సరానికిగాను నిర్వహించిన ఈ వేలంపాటకు నిర్ణీత సమయానికి వేలందారులు ఎవరూ రాకపోవడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు. త్వరలోనే మరోతేదీని ప్రకటిస్తామని, ఆసక్తిగలవారు వేలంలో పాల్గొనాలని తైబజార్ సంబంధించి నిర్వహించే వేలంపాటలో పాల్గొనేవారు ముందుగా 50వేల రూపాయలు డిపాజిట్ చేయాలని సూచించారు. ఈ అవకాశాన్ని గుత్తేదారులు, గ్రామప్రజలు పాల్గొని సద్వినియోగం చేసుకోవాలని పంచాయతీ కార్యదర్శి నాగభూషణం కోరారు.

## సీతారాముల కళ్యాణానికి ముస్తాబైన రామాలయం



కళ్యాణోత్సవానికి ముస్తాబైన రామాలయం

**పెద్దశంకరంపేట, మార్చి 26, ప్రభాతవార్త:**
శ్రీరామనవమి పురస్కరించుకొని పెద్దశంకరంపేటలోని శ్రీరామాలయంలో సీతారాముల కళ్యాణ మహోత్సవానికి ఆలయాన్ని సర్వాంగసుందరంగా ముస్తాబు చేశారు. ఆలయ ప్రాంగణం, కళ్యాణమంటపం, పెళ్లిపందిరి రంగు రంగుల విద్యుత్ దీపాలతో అందంగా అలంకరించారు. సీతారాముల కళ్యాణ మహోత్సవం అంగరంగవైభవంగా జరిపించడానికి ప్రత్యేక ఏర్పాటుచేస్తున్నట్లు ఆలయ కమిటీ అధ్యక్షుడు గుజ్జరి కనకరాజు వివరించారు. సీతారాముల కళ్యాణ మహోత్సవాన్ని తిలకించడానికి పెద్దశంకరంపేటతోపాటు పరిసర గ్రామాల నుండి అధికసంఖ్యలో భక్తులు తరలిరానున్నారు. భక్తులందరికీ అన్నప్రసాద వితరణ కార్యక్రమం ఏర్పాటుచేసినట్లు ఆయన వివరించారు.

## నియోజకవర్గ హక్కుకోసం ఉద్యమ శంఖారావం

-బిఆర్ఎస్ మెగా ర్యాలీ, స్టీరింగ్ కమిటీ ఏర్పాటు




రామాయంపేటలో బిఆర్ఎస్ ర్యాలీ

**రామాయంపేట, మార్చి 26, ప్రభాతవార్త:**
ఒకప్పుడు ఘనచరిత్ర కలిగిన రామాయంపేట అసెంబ్లీ నియోజకవర్గం పునర్విభజనలో కనుమరుగైనా, ఇప్పుడు తిరిగి పునర్జన్మ పొందాలన్న ప్రజల ఆకాంక్ష ఉద్యమరూపం దాల్చింది. 2027లో జరగనున్న డీలిమిటేషన్ నేపథ్యంలో రామాయంపేటను మళ్లీ అసెంబ్లీ నియోజకవర్గంగా ఏర్పాటు చేయాలని డిమాండ్‌చేస్తూ ప్రజలు, నాయకులు ఒక్కటయ్యారు. 'పూర్వ వైభవం తిరిగి తెచ్చుకుందాం' అనే నినాదంతో శాంతియుత పోరాటానికి శ్రీకారంచుట్టారు. ఈక్రమంలో బుధవారం ఉదయం బిఆర్ఎస్ ఆధ్వర్యంలో భారీగా మెగార్యాలీ నిర్వహించారు. నినాదాలతో మార్మోగిన వీధుల్లో ప్రజలు పెద్దసంఖ్యలో పాల్గొని తమసంకల్పాన్ని చాటిచెప్పారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయంలో అధికారులకు వినతిపత్రం సమర్పించి, కొత్త నియోజకవర్గాల జాబితాలో రామాయంపేటను చేర్చాలని విజ్ఞప్తిచేశారు. గురువారం అఖిలపక్ష నాయకులు రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించి, ఈ ఉద్యమాన్ని మరింత బలోపేతం చేయాలని నిర్ణయించారు. కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్‌లు చౌదరి చరిత, మద్దెల మాధవిరమేష్, మాజీ మున్సిపల్ చైర్మెన్ పల్లె జితేందర్‌గౌడ్, ఆయాపార్టీల నాయకులు చౌదరి సుప్రభాతరావు, రాగి రాములు, మెట్టు గంగారాం, లక్ష్మన్‌యాదవ్, ఎస్‌కె. అహ్మద్, అల్లాడి వెంకటేష్, జొన్నల బాలు, దోమకొండ చిన్న శ్రీనివాస్, రాగి ఉమామహేశ్వర్, రొయ్యల మధుకర్, హస్నోద్దిన్, తాటిపల్లి రాంకీ, పోచమ్మల శ్రీనివాస్, పచ్చుంటి రాము, జర్నలిస్ట్ నాయకులు డిజి.శ్రీనివాస్‌శర్మ, మద్దెల సత్యనారాయణ, రాగి లింగం, మర్కు నగేష్, పటేరి రాము, రామారపు యాదగిరి, బొంతల సత్యనారాయణ, తుజాల శ్రీనివాస్‌గౌడ్‌లు పాల్గొన్నారు.

## గురుకుల పరీక్షలో శ్రీసాయి స్కూల్ ప్రభంజనం

**పాపన్నపేట, మార్చి 26, ప్రభాతవార్త:**
తెలంగాణ గురుకుల ప్రవేశపరీక్షలో శ్రీసాయి పాఠశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచారు. పాఠశాల నుండి 11మంది విద్యార్థులు ఫిబ్రవరి 22న ప్రవేశ పరీక్షలకు హాజరుకాగా, రాష్ట్ర ప్రభుత్వం గురుకుల పాఠశాల ప్రవేశ పరీక్ష ఫలితాలు విడుదలచేసింది. ఈ ఫలితాల్లో శ్రీసాయి స్కూల్ నుండి మొదటివిడత జాబితాలో 11మంది విద్యార్థులు 5వ తరగతి ప్రవేశానికి అర్హత సాధించారు. ఈవిజయంకోసం కృషిచేసిన ఉపాధ్యాయులను పాఠశాల యాజమాన్యం భాస్కర్, నరేష్, మహేష్, శివలు అభినందించారు.

**నవోదయకు శ్రీసాయి స్టూడెంట్ ఎంపిక...**
అలాగే రాష్ట్ర ప్రభుత్వం విడుదలచేసిన నవోదయ ఫలితాలలో పాపన్నపేట మండలం నార్సింగ్ శ్రీసాయి స్కూల్ విద్యార్థి వైష్ణవి ఎంపికైంది. గత ఏడు భానుతేజ నవోదయకు ఎంపికకాగా, ఈ సంవత్సరం వైష్ణవి ఎంపికకావడం పట్ల విద్యార్థులు, తల్లిదండ్రులు అభినందిస్తున్నారు.

## రైతు సేవలే లక్ష్యం..

-పిఏసి ఇంచార్జి యు.సాయిలు




సమావేశంలో మాట్లాడుతున్న సాయిలు

**రామాయంపేట, మార్చి 26, ప్రభాతవార్త:**
ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో రామాయంపేటలో మహాజన సభ గురువారం ఘనంగా నిర్వహించారు. ఈసభకు పిఏసి ఇంచార్జి యు.సాయిలు అధ్యక్షత వహించగా, రైతులు పెద్దసంఖ్యలో హాజరై తమ అభిప్రాయాలను వెల్లడించారు. ఈసందర్భంగా 2024-25 సంవత్సరానికి సంబంధించిన ఆడిట్ నివేదికను సభలో ఆమోదించారు. మహాజన సభలు క్రమం తప్పకుండా నిర్వహించాలంటూ రైతులు డిమాండ్ చేశారు. గతంలో సభలు నిర్వహించలేదని ఒకరైతు విమర్శించారు. దీనిపై స్పందించిన పిఏసి ఇంచార్జి యు.సాయిలు ఇకపై అధికారుల పాలనలో నిరంతరం మహాజన సభలు నిర్వహిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో బ్యాంక్ ఫీల్డ్ ఆఫీసర్ రాజు, సంఘ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి

-పోలీసు, న్యాయవాదులకు న్యాయమూర్తి కవితాదేవి




సూచనలు చేస్తున్న న్యాయమూర్తి కవితాదేవి

**జహీరాబాద్, మార్చి 26, ప్రభాతవార్త:**
ఈ నెల 28వ తారీఖున నిర్వహిస్తున్న లోక్ అదాలత్‌ను కక్షిదారులు సద్వినియోగం చేసుకునేలా పోలీసులు, న్యాయమూర్తులు తమవంతు సహకారం అందించాలని మండల లీగల్ సర్వీసెస్ కమిటీ చైర్మన్, సీనియర్ సివిల్ జడ్జి జి.కవితాదేవి సూచించారు. గురువారం కోర్టు ఆవరణలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో న్యాయమూర్తి కవితాదేవి, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి మొహమ్మద్ ఖలీల్, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి బ్లెస్సీలు మాట్లాడుతూ రాజీ మార్గంతో రాజీ పడితే కలిగే ప్రయోజనాలపై వివరించారు. సమయం, డబ్బు ఆదా అవుతుందని గుర్తు చేశారు. కక్షిదారులు లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకునేలా చూడాలని పోలీసులకు, న్యాయవాదులకు సూచించారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు గోపాల్, ఎజిపి దత్తాత్రేయరెడ్డి, పబ్లిక్ ప్రాసిక్యూటర్ అరవింద్ కిరణ్‌కుమార్, న్యాయవాదులు. చిట్‌ఫండ్, ఫైనాన్స్, పోలీసు అధికారులు, లీగల్ సర్వీసెస్ సిబ్బంది, పారాలీగల్ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల పాఠశాల మంజూరుకోసం కృషిచేస్తా

-ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి



ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డిని కలిసిన నెల్లూరు సర్పంచి గంగారెడ్డి

**వెల్దుర్తి, మార్చి 26, ప్రభాతవార్త:**
వెల్దుర్తి మండలానికి గురుకుల మంజూరుకోసం కృషిచేస్తానని ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి అన్నారు. గురువారం మండలంలోని నెల్లూరు గ్రామసర్పంచి రంగారెడ్డితోపాటు నాయకులు ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డిని అభివృద్ధి పనుల కోసం ఆమెను కలిసి విన్నవించారు. ఈ సందర్భంగా సర్పంచి రంగారెడ్డి నిధులు మంజూరుచేయాలని, అలాగే పెండింగ్‌లో ఉన్న పనులకు నిధులు మంజూరుచేసి అభివృద్ధికి సహకరించాలని కోరారు. అందుకు స్పందిస్తూ నిధుల మంజూరుకు కృషిచేస్తానని హామీ ఇచ్చారని తెలిపారు.

## పోరాట ఫలితమే ప్రొటెక్షన్ బిల్లు ఆమోదం

-నర్సాపూర్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు జి.శ్రీనివాస్‌గౌడ్

**నర్సాపూర్, మార్చి 26, ప్రభాతవార్త:**
న్యాయవాదుల పోరాటఫలితమే న్యాయవాదుల ప్రొటెక్షన్ బిల్లు ఆమోదం అయిందని నర్సాపూర్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు జి.శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ న్యాయవాదుల ప్రొటెక్షన్ బిల్లు ఆమోదంకోసం రాష్ట్రవ్యాప్తంగా న్యాయవాదులు అలుపెరుగని పోరాటం చేశారన్నారు. న్యాయవాదులపై జరుగుతున్న దాడులను చట్టంలో తీవ్రంగా పరిగణిస్తూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి న్యాయవాదుల ఆత్మరక్షణ కోసం న్యాయవాదుల ప్రొటెక్షన్ బిల్లు ఏర్పాటుచేయాలని ప్రభుత్వం న్యాయవాదుల ప్రొటెక్షన్‌బిల్లు ఆమోదం పొందిందన్నారు. ఈ బిల్లు ఆమోదం పొందేందుకు కృషిచేసిన రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రతి ఒక్క న్యాయవాదికి జి.శ్రీనివాస్‌గౌడ్ కృతజ్ఞతలు తెలియజేశారు. ఇకపై న్యాయవాదులను బెదిరించడంవల్ల నాన్‌బెయిలబుల్ నమోదుకానున్నాయని తెలిపారు. కార్యక్రమంలో నర్సాపూర్ న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

## క్రమశిక్షణతో కూడిన విద్య మాత్రమే అత్యున్నత స్థానాలకు చేరుస్తుంది




విద్యార్థినికి మెడల్స్ అందజేస్తున్న దృశ్యం

**సదాశివపేట, మార్చి 26, ప్రభాతవార్త:**
విద్యార్థినీవిద్యార్థులను క్రమశిక్షణతో కూడిన విద్య మాత్రమే అత్యున్నత స్థానాలకు చేరుస్తుందని గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు బి.మహేందర్ అన్నారు. గురువారం స్థానిక జీనియస్ స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో ఫిబ్రవరి నెలలో నిర్వహించిన ఐఐటి, నీట్ ఒలింపియాడ్‌లో తరగతి వారీగా ప్రథమ, ద్వితీయ ర్యాంకర్స్‌కు బహుమతులు అందజేసే కార్యక్రమం స్కూల్ ప్రిన్సిపాల్ ప్రీతి ఆధ్వర్యంలో జరిగింది. కార్యక్రమానికి బి.మహేందర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రస్తుత తరుణంలో విద్యార్థినీవిద్యార్థులు పట్టుదలతో కష్టపడి చదివినప్పుడే ఉన్నతస్థాయి మార్కులు సాధించవచ్చు అన్నారు. అనంతరం మంచి మార్కులు సాధించిన విద్యార్థినీవిద్యార్థులకు మెడల్స్, ప్రశంసా పత్రాలు అందజేశారు. ఇలాంటి విద్యాబోధన అందిస్తున్న జీనియస్ పాఠశాల యాజమాన్యాన్ని ఆయన ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ ముద్ద నాగనాథ్, వైస్‌చైర్మన్ కూచి శ్రీనివాస్, జనరల్ సెక్రటరీ పోల వెంకటేశం, కస్పాండెంట్ రఘువర్ధన్‌రెడ్డి, డైరెక్టర్ అమరేందర్‌రెడ్డి, ప్రిన్సిపల్ ప్రీతి, వైస్‌ప్రిన్సిపల్ శ్రీనివాస్, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## 15మంది సజీవదహనంపై ఎమ్మెల్సీ దిగ్భ్రాంతి

**రామచంద్రాపురం, మార్చి 26, ప్రభాతవార్త:**
ప్రకాశం జిల్లా మార్కాపురం సమీపంలో చోటు చేసుకున్న ఘోర రోడ్డు ప్రమాదంలో 15మంది సజీవదహనం కావడంపట్ల బిజెపి పట్టభద్రుల ఎమ్మెల్సీ డాక్టర్ చిన్నమైల్ అంజిరెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తంచేశారు. ప్రైవేటు ట్రావెల్స్ బస్సు, టిప్పర్ ఢీకొన్న సంఘటనలో 15మంది మృతిచెందటం బాధగా ఉందని ఎమ్మెల్సీ విస్మయం వ్యక్తంచేశారు. మృతుల కుటుంబాలకు ఎమ్మెల్సీ ప్రగాఢ సానుభూతి వ్యక్తంచేస్తూ మృతుల ఆత్మలకు శాంతి కలగాలని వేడుకున్నారు. మృతుల కుటుంబాలను ఎపి ప్రభుత్వం ఆదుకోవాలని వినతిచేశారు.

## బ్లాక్‌లో అమ్మితే ఆగమైపోతారు

-సిఐ వెంకట్‌రెడ్డి హెచ్చరిక

**సిర్గాపూర్, మార్చి 26, ప్రభాతవార్త:**
మండలంలో పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్ కొరతలేదని, ప్రజలు సోషల్ మీడియాలో వస్తున్న తప్పుడువార్తలను నమ్మవద్దని సిఐ వెంకట్‌రెడ్డి సూచించారు. పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్‌ను ఎవరైనా బ్లాక్‌లో అమ్మితే కఠినచర్యలు తప్పవని హెచ్చరించారు. తమకు అవసరమైనంత మాత్రమే పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్ పొందాలని, అధికంగా తీసుకుని నిల్వ చేసుకోవద్దని సూచించారు. పెట్రోల్‌బంక్‌ల యాజమానులు వాహనాల్లో మాత్రమే పెట్రోల్, డీజిల్ పోయాలని, డబ్బాల్లో, బాటిళ్లలో పోయవద్దని సూచించారు. వంటగ్యాస్‌ను వినియోగదారులు ఆన్‌లైన్ ద్వారానే బుక్ చేసుకోవాల్సి ఉంటుందని, ఆన్‌లైన్‌లో బుక్‌చేసుకుంటే గ్యాస్ డెలివరీ ఇంటివద్ద అవుతుందన్నారు. పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్‌ను బ్లాక్ మార్కెట్‌లో అమ్మితే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సిఐ వెంకట్‌రెడ్డి సూచించారు.

## అట్టహాసంగా అంకుర్ స్కూల్ ఆన్యువల్ డే

**నారాయణఖేడ్, మార్చి 26, ప్రభాతవార్త:**
నారాయణఖేడ్ పట్టణంలోని అంకుర్‌స్కూల్ అన్యువల్ డే కార్యక్రమాన్ని కింగ్స్ ప్యాలెస్‌లో బుధవారం సాయంత్రం అట్టహాసంగా నిర్వహించారు. ఈసందర్భంగా కరస్పాండెంట్ రామచంద్రం మాట్లాడుతూ అంకుర్ స్కూల్స్ పదిసంవత్సరాల క్రితం ప్రారంభమై నారాయణఖేడ్ పట్టణంలో ఉన్నత విద్యాసేవలు అందిస్తూ విద్యార్థులను మంచిభవిష్యత్తును ఎన్నుకునే విధంగా తయారుచేస్తుందని చెప్పారు. కార్యక్రమంలో భాగంగా స్టూడెంట్‌చేసిన డ్యాన్సులు, స్కిట్లు అలరించాయి. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు చంద్రశేఖర్‌రెడ్డి, సాగర్‌శెట్కార్, వివిధవార్డుల కౌన్సిలర్లు, బ్రహ్మకుమారి లక్ష్మీ, ప్రైవేట్ పాఠశాలల అధ్యక్షులు ప్రకాష్, ప్రభాకర్, ప్రిన్సిపల్ సుస్మిత, టీచర్లు, స్టూడెంట్స్, స్టాఫ్ పాల్గొన్నారు.

## పిల్లలకు మంచి పౌష్టికాహారాన్ని అందించాలి

-వార్డు కౌన్సిలర్ సమీనా షేక్‌హుస్సేన్



అంగన్‌వాడీకేంద్రాన్ని సందర్శించిన కౌన్సిలర్ సమీనా షేక్‌హుస్సేన్

**నర్సాపూర్, మార్చి 26, ప్రభాతవార్త:**
అంగన్‌వాడీ కేంద్రంలోని పిల్లలకు మంచి పౌష్టికాహారాన్ని అందించాలని 12వ వార్డు కౌన్సిలర్ సమీనా షేక్‌హుస్సేన్ సూచించారు. గురువారం నర్సాపూర్ మున్సిపల్ పరిధిలోని 12వ వార్డులోగల అంగన్‌వాడీ కేంద్రాన్ని కౌన్సిలర్ సందర్శించారు. ఈసందర్భంగా కేంద్రంలోని పిల్లల సంక్షేమాన్ని, రోజూ అందించే ఆహారపరిస్థితులను సమీనా స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ సమీనా షేక్‌హుస్సేన్ మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రంలోని పిల్లలు ప్రతిరోజు కేంద్రానికి వచ్చే విధంగా చూడాలన్నారు. అదేవిధంగా ప్రతిరోజు వారికి ఇచ్చే పౌష్టికాహారం నాణ్యతగా ఉండేవిధంగా చూసుకుని పిల్లలకు ఇవ్వాలని అంగన్‌వాడీ కేంద్రంలోని టీచర్‌కు, ఆయాకు సూచించారు. ఈ మేరకు అంగన్‌వాడీ కేంద్రంలో అందించే పౌష్టికాహారంపై ఆమె సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ సమీనా షేక్‌హుస్సేన్‌తోపాటు అంగన్‌వాడీ టీచర్, ఆయా తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్‌లిస్ట్ సవరణలపై రాజకీయ నాయకులతో సమావేశం



ఓటర్‌లిస్ట్ సవరణలపై సమావేశం అయిన తహసీల్దార్ దశరథ్

**జహీరాబాద్, మార్చి 26, ప్రభాతవార్త:**
కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా చేపట్టిన ఓటర్‌లిస్ట్ సవరణపై గురువారం ఆయా రాజకీయపార్టీల నాయకులతో తహసీల్దార్ దశరథ్ ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. త్వరలోనే మండలంలో ఓటర్‌లిస్ట్ సవరణలపై కార్యక్రమాన్ని నిర్వహిస్తామని, ఓటర్‌లిస్టులో మార్పులు, చేర్పులు ఉంటాయని, రెండు వాధాలుగా ఉన్న పేర్లను, మరణించినవారి పేర్లను తొలగిస్తామన్నారు. ఇంటింటికి వచ్చి సమాచారాన్ని సేకరించే బిఎల్‌ఓలకు ప్రజలు తమ వంతు సహకరించాలని తహసీల్దార్ దశరథ్ సూచించారు. సమావేశంలో కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపి, ఎంఐఎం, సిపిఎం పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## కానుకుంటలో ఎంపి, ఎమ్మెల్యే పర్యటన

-సిసి రోడ్లకు శంకుస్థాపన



సిసి రోడ్డుకు శంకుస్థాపన చేస్తున్న దృశ్యం

**గుమ్మడిదల, మార్చి 26, ప్రభాతవార్త:**
సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మండలంలోని కానుకుంట గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాలు వేగవంతం అవుతున్నాయి. ఈ నేపథ్యంలో ఈరోజు ఎంపి రఘునందన్‌రావు, ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి గ్రామాన్ని సందర్శించి రెండు సిసి రోడ్ల నిర్మాణానికి భూమిపూజ చేసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎంపి రఘునందన్‌రావు మాట్లాడుతూ, కేంద్రప్రభుత్వం ఆధ్వర్యంలో ఈ రెండు సిసి రోడ్లకు నిధులు మంజూరయ్యాయని తెలిపారు. గ్రామ అభివృద్ధికి కేంద్రం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటోందని పేర్కొన్నారు. అలాగే, కానుకుంట గ్రామ ప్రధాన రోడ్డు సమస్యపై స్థానికులు విజ్ఞప్తిచేయగా, ఆసమస్యను త్వరితగతిన పరిష్కరించేందుకు సంబంధిత అధికారులతో చర్చించి రోడ్డుపనులు ప్రారంభించేలా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. గ్రామ పంచాయతీకి ప్రత్యేకనిధులు మంజూరు చేసినందుకు ఎంపికి గ్రామప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.